RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక




హైదరాబాద్ | గురువారం 22-10-2026 | సంచిక: 13 | సంఖ్య: 363 పేజీలు: 8 | వెల: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి

# తెలంగాణ పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్..

## 2028 నాటికి అన్ని ఖాళీలు భర్తీ.. పోలీసు ఉద్యోగాలపై రేవంత్ ప్రకటన

- 7,437 పోస్టుల నియామకాలకు ప్రభుత్వ అనుమతి
- అమరవీరుల ఎక్స్‌గ్రేషియా కోటి రూపాయలకు పైగా పెంపు
- డ్రగ్స్, భూకబ్జాదారులపై ఉక్కుపాదం.. పోలీసులకు సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలుం



రాష్ట్రంలో ప్రజల భద్రతకు భరోసా కల్పించడంతో పాటు అభివృద్ధికి అనుకూల పరిస్థితులు ఏర్పడాలంటే పోలీసు వ్యవస్థ సమర్థంగా పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని గోషామహల్‌లో నిర్వహించిన స్మారక పరేడ్‌లో పాల్గొన్న ఆయన, విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు నివాళు లర్పించారు. వారి సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలని అన్నారు. పోలీసు శాఖలో సిబ్బంది నియామకాలపై సీఎం కీలక వివరాలు వెల్లడించారు. మొత్తం 7,437 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని తెలిపారు. వీటిలో 4,773 కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇప్పటికే నోటిఫికేషన్

- మిగతా 2వ పేజీలో



## అమెరికా-పాక్ దోస్తీ.. భారత్‌కు అగ్రరాజ్యం కీలక హామీ!

- భారత్‌తో బంధానికి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి రూబియో హామీ
- వాణిజ్య ఒప్పందానికి అమెరికా కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- పాక్‌తో సంబంధాలు ఘర్షణల నివారణకు ఉపయోగపడతాయని వెల్లడి
- భారత్‌ను ఆందోళనపరిచే చర్యలను పాక్ నిరుత్సాహపరిచేలా చూస్తామన్న రూబియో
- భారత్‌తో సంబంధాలకు తమ ప్రాధాన్యం తగ్గదని స్పష్టీకరణ

2

## ప్రభుత్వ మార్పుకు రాహుల్ గాంధీ కుట్ర..

- అందుకే విదేశాలకు వెళ్తున్నారు..
- బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సంచలన ఆరోపణలు..
- తిరుగుబాటు కోసమే వియత్నాంకు రాహుల్ గాంధీ..
- బీజేపీ ఎంపీ సంచలన ఆరోపణ.!

రాహుల్ గాంధీ విదేశాల్లో తిరుగుబాటుకు కుట్ర పన్నుతున్నారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సంచలన ఆరోపణలు చేశారు. నవంబర్ 1న ప్రతిపక్షాలు భారీ నిరసనకు సిద్ధమవుతున్నాయని, దీని కోసం కుట్ర పన్నుతున్నారని బీజేపీ ఆరోపించింది. పదే పదే నిరసనలు చేసి ప్రభుత్వాన్ని

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు

- బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్
- రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం
- కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య



## సత్తుపల్లిలో శస్త్ర హాస్పిటల్ ప్రారంభం.. నూతన ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి తుమ్మల

- సత్తుపల్లి ప్రజలకు శుభవార్త.. అందుబాటులోకి శస్త్ర హాస్పిటల్
- ఆసుపత్రి ప్రారంభించిన మంత్రి తుమ్మల
- స్థానికులకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రావాలని ఆకాంక్ష
- తక్కువ ఖర్చుతో వైద్యం అందించడంపై ప్రాధాన్యం



## డ్రగ్స్ దందాపై యుద్ధమే

- దేశవ్యాప్తంగా పోలీసు బలగాలు కలిసికట్టుగా పనిచేయాలి
- 2029 ఆఖరు నాటికి 'డ్రగ్స్ రహిత భారత్' మన లక్ష్యం
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ: మాదక ద్రవ్యాలు భవిష్యత్ తరాలకు తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నాయని, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే శక్తులకు డ్రగ్స్ దందాతో నిధులు అందుతున్నాయని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆందోళన వ్యక్తంచేశారు. డ్రగ్స్‌కు వ్యతిరకంగా దేశవ్యాప్తంగా పోలీసు బలగాలు కలిసికట్టుగా పనిచేయాలని, 2029 ఆఖరు నాటికి ఈ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడమే మనందరి లక్ష్యమని ఉద్ఘాటించారు.



## వైసీపీ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ

- ఎస్ఈసీకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు, అభ్యర్థుల జాబితా వాయిదా
- నామినేషన్ల గడువు పెంపునకు నిరాకరణ
- ఫిర్యాదులున్న 19 చోట్ల పరిశీలించాలని ఎస్ఈసీకి ఆదేశం

2

## 'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తే సహించం..

- పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శం కావాలని పిలుపు
- రాజకీయ ముసుగులో నేరాలు, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం
- భద్రత ఉంటేనే పెట్టుబడులు వస్తాయి, అభివృద్ధి సాధ్యమని స్పష్టీకరణ
- సైబర్ నేరాలపై అప్రమత్తత, టెక్నాలజీ వినియోగం పెంచాలని పోలీసులకు సూచన
- అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ



ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు.

మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ సంతోషాలను త్యాగం చేస్తున్నారు" అని అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. "భద్రత, భరోసా ఉన్న చోటకే

- మిగతా 2వ పేజీలో

## 'చెప్పాం.. చేస్తున్నాం'.. స్థానిక ఎన్నికలకు చంద్రబాబు కొత్త నినాదం!

- స్థానిక ఎన్నికలపై టీడీపీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- 'చెప్పాం.. చేస్తున్నాం' నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని పిలుపు
- రెబల్స్‌గా నామినేషన్లు వేస్తే సస్పెన్షన్ తప్పదని కఠిన హెచ్చరిక
- కూటమి పార్టీలతో సమన్వయంతో పనిచేసి మిత్రధర్మాన్ని పాటించాలని సూచన

2



## హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు

- పంతంగి వద్ద నెమ్మదిగా కదులుతున్న వాహనాలు
- దసరా సెలవులు ముగియడంతో పంతంగి టోల్‌ప్లాజా వద్ద భారీ రద్దీ
- హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాలతో కిక్కిరిసిన టోల్‌గేట్
- స్కూళ్లు, కాలేజీలు తిరిగి ప్రారంభం కావడంతో ఒక్కసారిగా పెరిగిన రద్దీ
- 12 టోల్ బూతులు తెరిచి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్న అధికారులు
- చిట్యాల, చౌటుప్పల్ వద్ద నిర్మాణ పనులు కూడా ట్రాఫిక్‌కు కారణంగా గుర్తింపు

2

## అమెరికా–పాక్ దోస్తీ.. భారత్‌కు అగ్రరాజ్యం కీలక హామీ!

అమెరికా, పాకిస్థాన్ మధ్య సాన్నిహిత్యం పెరుగుతున్న వేళ భారత్‌కు అగ్రరాజ్యం భరోసా ఇచ్చింది. ఇతర దేశాలతో తమ సంబంధాల వల్ల భారత్‌తో బంధానికి ఎలాంటి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం, పరస్పర సహకారానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌తో సంబంధాలు అవసరమేనని రూబియో అన్నారు. ఆ దేశంతో తమకున్న సంబంధాలను సానుకూలంగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. భారత్‌ను ఆందోళనకు గురిచేసే చర్యలను పాకిస్థాన్ నిరుత్సాహపరిచేలా తమ ప్రభావాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. తద్వారా ప్రాంతీయ ఘర్షణలు తలెత్తకుండా చూడవచ్చని అభిప్రాయపడ్డారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం కోసం చేస్తున్న ప్రయత్నాలు, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న చర్చలు తమ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులను 1970ల నాటి అమెరికా విదేశాంగ విధానంతో పోల్చడం సరికాదని రూబియో అన్నారు. అప్పట్లో ప్రచ్ఛన్న యుద్ధం సహా అనేక పరిణామాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. అప్పట్లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ హయాంలో పాకిస్థాన్ సైనిక పాలకులకు వాషింగ్టన్ మద్దతుగా నిలిచింది. రెండు రోజుల భారత పర్యటనలో ఉన్న రూబియో రష్యా–ఉక్రెయిన్ యుద్ధంపైనా స్పందించారు. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధానికి పరిష్కారం కనుగొనడం అంత సులువు కాదని అన్నారు. సమస్యను పరిష్కరించడం తేలికై ఉంటే ఇప్పటికే యుద్ధం ముగిసిపోయేదని వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ మార్పుకు రాహుల్ గాంధీ కుట్ర..

మార్చేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని మార్చడమే ప్రతిపక్షాలు ఇప్పటికే స్పష్టం చేశాయని, దానిని సాధించడానికి హింస అవసరమని చాలా మంది నాయకులు చెబుతున్నారని ఆరోపించారు. శివసేన యూబీటీ ఎంపీ సంజయ్ రౌత్ అల్బేనియా సుప్రీంకోర్టు తగలబడుతున్న ఫోటోలు షేర్ చేశారని, భారత్‌లో కూడా ఇదే జరగాలని ఆయన కోరుకుంటున్నారని అన్నారు. రాహుల్ గాంధీ వియత్నాం వెళ్లారని తిరిగి వచ్చాక ఏం జరుగుతుందో చూడమని సంజయ్ రౌత్ వార్నింగ్ ఇస్తున్నారని సంబిత్ పాత్ర అన్నారు. దేశంలోని ప్రభుత్వాన్ని ఎలా మార్చాలో, జార్జ్ సోరోస్ ఆయన టీమ్ నుంచి శిక్షణ తీసుకోవడానికి రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కానీ ఆయన ప్రయత్నాలకు ప్రజలు మద్దతు ఇవ్వలేని చెప్పారు. విజయ దశమి ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. దేశ శత్రువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారని, దేశాన్ని ద్వేషించే వారు, దేశ రాజ్యాంగ సంస్థలను అపఖ్యాతి పాలు చేసేవారు దేశశత్రువులుగా సంబిత్ పాత్ర పేర్కొన్నారు. దేశాన్ని అస్థిరపరిచేందుకు రాహుల్ గాంధీని రంగంలోకి దించే కుట్ర జరుగుతోందని, రాహుల్ గాంధీ విదేశాల్లో జార్జ్ సోరోస్ కుటుంబ సభ్యులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.

## వైసీపీ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా నామినేషన్ల గడువును పొడిగించేందుకు నిరాకరించిన ధర్మాసనం, వైసీపీ ఫిర్యాదు చేసిన నిర్దిష్ట ప్రాంతాల్లో మాత్రం పరిశీలన జరపాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) ఆదేశించింది. దీంతో పాటు, అభ్యర్థుల తుది జాబితా ప్రకటనను అక్టోబర్ 25వ తేదీకి వాయిదా వేసింది. తమ అభ్యర్థులను 19 చోట్ల నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, హింసకు పాల్పడ్డారని ఆరోపిస్తూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమని, ఈ ప్రక్రియకు విఘాతం కలుగుతుంటే రాజ్యాంగ కోర్టులు మౌనంగా ఉండలేవని ఈ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఫిర్యాదులు అందిన ప్రాంతాల్లో వాటిని పరిశీలించి, నామినేషన్ల స్వీకరణకు అవకాశం కల్పించాలా వద్దా అనే దానిపై రేపటి లోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. అవసరమైతే జిల్లా కలెక్టర్ ఎదుట నామినేషన్లు వేసే అవకాశం కల్పించాలని సూచించింది. ఈ వ్యవహారంలో తీసుకున్న చర్యలపై అక్టోబర్ 27న తమకు నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఎస్ఈసీని ఆదేశిస్తూ, తదుపరి విచారణను అదే రోజుకు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇప్పుడు అందరి దృష్టి రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకోబోయే నిర్ణయంపైనే కేంద్రీకృతమైంది.

## డ్రగ్స్ దందాపై యుద్ధమే

పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద అమరవీరులకు అమిత్‌షా నివాళులర్పించారు. 'మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం'అనే ఇతివృత్తంతో వేర్వేరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర సాయుధ పోలీసు దళాలకు చెందిన 90 మంది పోలీసు రైడర్లు పాల్గొన్న మోటార్ సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2026లోని మిగిలిన నెలలతో పాటు 2027, 2028, 2029 సంవత్సరాలను కూడా మాదకద్రవ్యాలపై ఐక్య పోరాటానికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. డ్రగ్స్ వ్యవహారాన్ని ఒక ప్రధాన జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశంగా అభివర్ణించారు. మాదకద్రవ్యాల దురి?వినియోగం భావి తరాలకు ముప్పు కలిగించడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపై పెను భారాన్ని మోపుతుందని వెల్లడించారు. భావి తరాలను కాపాడుకోవాలంటే డ్రగ్స్ భూతాన్ని అంతం చేయాల్సిందేనని తేల్చిచెప్పారు.

దేశంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న నక్సలిజాన్ని 2026 మార్చి 31వ తేదీ నాటికి పూర్తిగా నిర్మూలించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. నక్సల్స్ సమస్యను ఎదుర్కోవడంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్, సీఆర్‌పీఎఫ్, కోబ్రా వంటి దళాల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. 1981 నుండి 2026 మార్చి నెల వరకు నక్సలిజానికి సంబంధించిన హింసాత్మక ఘటనల్లో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, దాదాపు 13,700 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఎన్నికలు, పండుగలు, నిరసనలు లేదా సరిహద్దు భద్రతా విధుల వంటి ప్రతి సందర్భంలోనూ కేంద్ర సాయుధ పోలీసు దళాల సిబ్బంది తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ, దేశ అంతర్గత భద్రతను బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. పశి?చమ బెంగాల్‌లో ఎలాంటి ప్రాణనష్టం లేకుండా అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యేలా చూడటం ద్వారా మన భద్రతా సిబ్బంది ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పారని అమిత్ షా చెప్పారు. ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో ఎన్నికల హింసను అరికట్టడంలో విజయం సాధించామని తెలిపారు. దేశ అంతర్గత భద్రతను కాపాడేందుకు, సరిహద్దులను రక్షించేందుకు పోలీసులు, జవాన్లు ప్రాణాలను అర్పించకపోయి ఉంటే నేడు మనం ఏ స్థితిలో ఉండేవాళ్లమో ఎవరూ ఊహించలేరని చెప్పారు.

## తెలంగాణ పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్..



విడుదల చేసినట్లు చెప్పారు. మిగిలిన ఖాళీలను కూడా దశలవారీగా భర్తీ చేసి, 2028 నాటికి పోలీసు శాఖలోని అన్ని పోస్టుల నియామకాలను పూర్తి చేయాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో 112 మంది డీఎస్పీలను నియమించినట్లు వివరించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు నిర్వర్తిస్తున్న విధులు ఎంతో విలువైనవని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఏడాది 155 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదని స్పష్టం చేశారు. అమరవీరుల ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని వారి హోదాను అనుసరించి కోటి రూపాయలకు పైగా పెంచినట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే ఉద్దేశంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడం పోలీసు శాఖ ముందున్న ముఖ్యమైన బాధ్యతల్లో ఒకటని సీఎం అభిప్రాయపడ్డారు. యువత మత్తు పదార్థాలకు బానిసలవకుండా చూడాలని, వాటి అక్రమ రవాణా, విక్రయాలపై నిఘా కొనసాగించాలని సూచించారు. ఈ అంశంలో పోలీసుల పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజారోగ్యానికి ముప్పుగా మారే ఆహార కల్తీని అరికట్టేందుకు టీజీ సేఫ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో ట్రాన్స్‌జెండర్లకు అవకాశం కల్పించడం వినూత్నమైన నిర్ణయమని పేర్కొన్నారు. పోలీసులు ప్రజలతో వ్యవహరించే తీరుపై కూడా రేవంత్ రెడ్డి స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలని సూచించారు. బాధితులకు సహాయం అందించడం, సామాన్యుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. అయితే నేరస్థులు, భూకబ్జాలకు పాల్పడేవారు, డ్రగ్స్ వ్యాపారుల విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు అమరవీరుల త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు భద్రత కల్పించడం, నేరాలను నియంత్రించడం, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

## హైదరాబాద్–విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు

దసరా పండుగ సెలవులు ముగియడంతో నగరవాసులు తిరుగు ప్రయాణం పట్టారు. దీంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–65) వాహనాలతో కిక్కిరిసిపోయింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద బుధవారం మధ్యాహ్నం నుంచి వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. పండుగ కోసం సొంతూళ్లకు వెళ్లిన తెలుగు రాష్ట్రాల ప్రజలు తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరడంతో టోల్‌గేట్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాలు బారులు తీరాయి. కొన్ని సమయాల్లో అర కిలోమీటరు వరకు వాహనాలు నిలిచిపోయాయి. రద్దీని తగ్గించేందుకు అధికారులు హైదరాబాద్ వైపు ఉన్న 18 టోల్ బూత్‌లకు గాను 12 తెరిచి వాహనాలను పంపించారు. ఫాస్టాగ్ విధానం అమలులో ఉన్నప్పటికీ, వాహనాల తాకిడి అధికంగా ఉండటంతో ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. దీనికి తోడు, చిట్యాల, చౌటుప్పల్ వద్ద జరుగుతున్న అండర్‌పాస్, వంతెన నిర్మాణ పనులు కూడా వాహనాల రాకపోకల వేగానికి అడ్డంకిగా మారాయి. అక్టోబర్ 22 నుంచి పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం కానుండటంతో కుటుంబసభ్యులు, ఉద్యోగులు ఒకేసారి తిరుగు ప్రయాణం కావడం రద్దీకి ప్రధాన కారణంగా తెలుస్తోంది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు టోల్ ప్లాజా సిబ్బందితో పాటు పోలీసులు, హైవే సిబ్బంది రంగంలోకి దిగారు. అదనపు సిబ్బందిని నియమించి ఫాస్టాగ్ ప్రాసెసింగ్‌ను వేగవంతం చేశారు. కీలక కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు ఉండి వాహనాలను క్రమబద్ధీకరించారు. చిన్నపాటి జాప్యాలు మినహా ఎటువంటి పెద్ద ప్రమాదాలు జరగలేదని, ట్రాఫిక్ ప్రవాహం నిలకడగా కొనసాగిందని అధికారులు తెలిపారు. పండుగకు వెళ్లే సమయంలోనూ ఇదే తరహా రద్దీ కనిపించింది. అక్టోబర్ 17న 24 గంటల వ్యవధిలో ఈ టోల్‌ప్లాజా నుంచి సుమారు 52,000 వాహనాలు వెళ్లాయి. అంటే నిమిషానికి సగటున 36 వాహనాలు రహదారిని దాటాయి. రాత్రి వరకు రద్దీ కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రయాణ సమయాన్ని అంచనా వేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు

తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు. బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు.



## సత్తుపల్లిలో శస్త్ర హాస్పిటల్ ప్రారంభం.. నూతన ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి తుమ్మల

ప్రజలు వైద్య చికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా, తమకు సమీపంలోనే అవసరమైన వైద్య సేవలు పొందే పరిస్థితులు మెరుగుపడాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. వైద్య రంగంలో కొత్త సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఉపయోగకరమని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డులో డాక్టర్ వినీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శస్త్ర హాస్పిటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్స అందించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సత్తుపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కూడా వైద్య సేవలు సులభంగా అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. స్థానికంగా వైద్య సదుపాయాలు పెరగడం వల్ల అవసరమైన సమయంలో చికిత్స పొందేందుకు ప్రజలకు వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. వైద్య ఖర్చులు సామాన్య ప్రజలకు భారంగా మారకుండా వైద్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనే అభిప్రాయం కార్యక్రమంలో వ్యక్తమైంది. రోగులకు అవసరమైన పరీక్షలు మాత్రమే నిర్వహించాలని, అనవసరమైన మందులు సూచించకుండా చూడాలని పేర్కొన్నారు. తక్కువ ధరకు లభించే జనరిక్ ఔషధాల వినియోగం పెరిగితే ప్రజలపై మందుల ఖర్చు తగ్గే అవకాశం ఉంటుందని ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం జనరిక్ మందుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సత్తుపల్లి ప్రాంత ప్రజలకు సకాలంలో వైద్యం అందించేందుకు స్థానిక వైద్యులు సహకరించాలని కోరారు. వైద్య సేవలు అందించే సంస్థలు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయడం ముఖ్యమని పేర్కొన్నారు. కొత్త ఆసుపత్రి అందుబాటులోకి రావడం ద్వారా ఈ ప్రాంతంలో వైద్య సేవలకు మరింత తోడ్పాటు లభిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పర్వదినం అందరి జీవితాల్లో సంతోషం, విజయం, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## 'రప్పా రప్పా' అంటూ రౌడీయిజం చేస్తే సహించం..

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఏమారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. "ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో 'ఈగల్' బృందం చేస్తున్న కృషిని



అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు. అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అమరుల త్యాగాలకు అసలైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 'చెప్పాం.. చేస్తున్నాం'.. స్థానిక ఎన్నికలకు చంద్రబాబు కొత్త నినాదం!

ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. నేడు పార్టీ ముఖ్య నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల ఎంపిక, కూటమి పార్టీలతో సమన్వయంపై కీలక దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించే రెబెల్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని, అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజల ఆశీర్వాదం పొందాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని గుర్తుచేశారు. 'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమగ్రంగా వివరించాలని ఆయన నేతలకు పిలుపునిచ్చారు. కూటమిలోని జనసేన, బీజేపీ పార్టీలతో పూర్తి సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాఫీగా, సామరస్యపూర్వకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# మహాదేవపూర్ పురవీధుల్లో జగన్మాత దివ్య శోభాయాత్ర

### భక్తిశ్రద్ధల నడుమ గ్రామోత్సవం ఘనంగా నిర్వహణ



**మహాదేవపూర్ ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామంలో దేవీ శరన్నవరాత్రుల ముగింపు, విజయదశమి పర్వదినాన్ని పురస్కరిం చుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి గ్రామోత్సవం, దివ్య శోభాయాత్రను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై జగన్మాత దుర్గాభవానిని ఊరేగించగా, గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శోభాయాత్ర మహాదేవపూర్ ప్రధాన వీధుల గుండా కొనసాగగా, గ్రామమంతా అమ్మవారి నామస్మరణతో, భక్తిపారవశ్యంతో మార్మోగింది. భక్తులు అమ్మవారికి మంగళహారతులు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి దివ్య ఆశీస్సులు పొందారు. మహిళలు, యువత, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా జగజ్జనని దుర్గాభవాని చల్లని కటాక్షాలు మహాదేవపూర్ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని భక్తులు ప్రార్థించారు.

# సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసు అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది

### విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు ఘన నివాళులు

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్



**మాడుగుల పల్లి (అక్టోబర్ 21 :**సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన పోలీసుల త్యాగం వెలకట్టలేనిదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం నిరంతరం విధులు నిర్వహిస్తూ, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న పోలీసుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవించేందుకు, సమాజంలో శాంతిభద్రతలు కొనసాగేందుకు పోలీసులు చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, వారి సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశం కోసం, ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలను ఎన్నటికీ మరువలేమని, వారి త్యాగాలకు యావత్ సమాజం రుణపడి ఉంటుందని జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు.

# మాదాపూర్ శిల్పారామం లో ట్రైబల్ మేళా ముగింపు వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు..



మాదాపూర్: శిల్పారామం మాదాపూర్‌లో నిర్వహించిన ట్రైబల్ మేళా ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుర్గా దాస్ ఉయికే విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆది బజార్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఆదివాసీ చేనేత, హస్తకళాకారులతో మాట్లాడి వారు తయారు చేస్తున్న ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. అడవిలో లభించే సహజ వనరులతో కల్తీ లేకుండా, స్వచ్ఛతతో తయారు చేసిన ఉత్పత్తులను వాడితే ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. అనంతరం ఆదివాసీ కళాకారుల వద్ద పలు ఉత్పత్తులను కొనుగోలు చేశారు. బుధవారం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీమతి సుస్మిత మిశ్రా శిష్య బృందం ఒడిస్సీ నృత్య ప్రదర్శనలో శ్రీ జగన్నాథ స్తుతి, స్థాయి, బాటు, పల్లవి, దుర్గా స్తుతి అంశాలను ప్రదర్శించారు. అలాగే శ్రీమతి, శ్రీ దేవి గిరీష్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో పూర్వరంగం, సూర్య స్తుతి, గజవదన బేదువే, బ్రహ్మాంజలి, దశావతారం, శంభో మహాదేవ, నమశ్శివాయతే అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ఈ ప్రదర్శనల్లో లోహిత, శ్రీ మానవి, అనఘ, జాహ్నవి, జస్మిత, జోషిక తదితర కళాకారులు పాల్గొని ప్రేక్షకులను అలరించారు.



# ప్రతిపక్షాల ప్రచారాన్ని తిప్పికొడతాం.. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రకటన

- ఇండియా కూటమి ప్రచారంపై బీజేపీ పోరుబాట.. దేశవ్యాప్తంగా సభలు
- రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారు: ఇండియా కూటమిపై లక్ష్మణ్
- • అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు బీజేపీ కార్యక్రమాలు
- ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులతో చర్చలు
- అసెంబ్లీ నియోజకవర్గానికి 200 మందితో సమావేశం
- రాహుల్ గాంధీపై రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ విమర్శలు

**హైదరాబాద్, అక్టోబర్ 21 (నేటి ప్రస్థానం):** ప్రతిపక్షాల ఆరోపణలకు ప్రజల సమక్షంలో వివరణ ఇవ్వడంతో పాటు, తమ వాదనను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యాచరణ సిద్ధం చేస్తోంది. కాంగ్రెస్, ఇండియా కూటమి దేశవ్యాప్తంగా చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా ఉందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. ఈ అంశాలపై అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బుధవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నారు. మేధావులు, విద్యావంతులతో చర్చాగోష్ఠులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు లక్ష్మణ్ వివరించారు. ప్రతిపక్షాల ప్రచారంలో వాస్తవాలను పరిశీలించకుండా ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలకు ఈ అంశాలపై వివరించడమే తమ కార్యక్రమాల ఉద్దేశమని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థతో పాటు రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజల్లో విశ్వాసం తగ్గించే ప్రయత్నాలు



జరుగుతున్నాయని లక్ష్మణ్ విమర్శించారు. నిరసనల పేరుతో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు ఉన్నప్పటికీ, ఆ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తీసుకొచ్చేలా యాత్రలు చేపట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. ఓటర్ల జాబితా అంశాన్ని ప్రస్తావిస్తూ, ఎన్నికల సంఘం ఇప్పటికే దీనిపై వివరణ ఇచ్చిందని లక్ష్మణ్ పేర్కొన్నారు. తగిన ఆధారాలు లేకుండా పెద్ద సంఖ్యలో ఓటర్లను జాబితాలో చేర్చాలని కోరడం సరికాదని వ్యాఖ్యానించారు. నిరసనల వెనుక విదేశీ నిధులు కూడా ఉన్నాయంటూ ఆయన ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఆయన తన మీడియా ప్రకటనలో నిర్దిష్ట ఆధారాలను వెల్లడించలేదు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు చేసిన లక్ష్మణ్, దేశ ప్రయోజనాల కంటే అధికార సాధనకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. దేశ భద్రత, అర్హులైన పౌరుల ఓటు హక్కుల పరిరక్షణ విషయంలో బీజేపీ రాజీపడబోదని స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవహారాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు తమ పార్టీ కార్యక్రమాల ద్వారా సమాధానం చెబుతామని తెలిపారు. మరోవైపు, ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం తాము నిరసనలు చేపడుతున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎన్నికల జాబితాలు, రాజ్యాంగ సంస్థల పనితీరుపై కొనసాగుతున్న ఈ రాజకీయ వివాదం నేపథ్యంలో బీజేపీ ప్రకటించిన దేశవ్యాప్త కార్యక్రమాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఏపీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. వందే భారత్ స్లీపర్ వచ్చేస్తోంది!

### బెంగళూరు--ముంబై మధ్య వందే భారత్ స్లీపర్

### నవంబర్ 1న ప్రారంభించేందుకు రైల్వేశాఖ సన్నాహాలు

### అనంతపురం, గుంతకల్లులో రైలు నిలుపుదల

### 16 కోచ్‌లతో 823 మంది ప్రయాణించే వీలు

**హైదరాబాద్, అక్టోబర్ 21 (నేటి ప్రస్థానం):** దక్షిణాది నుంచి మహారాష్ట్రకు వెళ్లే రైల్వే ప్రయాణికులకు వేగవంతమైన రాత్రి ప్రయాణ సదుపాయం అందుబాటులోకి రానుంది. బెంగళూరు, ముంబై నగరాల మధ్య వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 1 నుంచి ప్రారంభించేందుకు రైల్వేశాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ మార్గం ఆంధ్రప్రదేశ్ మీదుగా సాగనుండటంతో అనంతపురం, గుంతకల్లు స్టేషన్లలో ప్రయాణికులు రైలు ఎక్కేందుకు, దిగేందుకు వీలుంటుంది. ఈ సర్వీసు అందుబాటులోకి వస్తే బెంగళూరు--ముంబై మధ్య రైలు ప్రయాణానికి పట్టే సమయం గణనీయంగా తగ్గనుంది. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య ప్రయాణానికి సుమారు 22 గంటలు పడుతుండగా, వందే భారత్ స్లీపర్‌లో దాదాపు 16 గంటల్లో గమ్యస్థానానికి చేరుకోవచ్చని వివరాలు వెల్లడిస్తున్నాయి. ఉద్యోగాలు, విద్య, వ్యాపారం, పర్యాటకం వంటి అవసరాల కోసం ఈ నగరాల మధ్య తరచూ రాకపోకలు సాగించే వారికి ఈ సర్వీసు ఉపయోగపడనుంది. రైలు ముంబై నుంచి ప్రతి రోజు రాత్రి 10.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2.50 గంటలకు బెంగళూరుకు చేరుకునేలా సమయాలను పేర్కొన్నారు. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి రాత్రి 10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 1.50 గంటలకు ముంబై చేరుకుంటుందని సమాచారం. అయితే ప్రయాణానికి ముందు రైల్వేశాఖ ప్రకటించే తుది టైమ్‌టేబుల్‌ను పరిశీలించడం అవసరం. మొత్తం 16 కోచ్‌లతో ఈ రైలును రూపొందించారు. ప్రయాణికులకు రాత్రివేళ విశ్రాంతితో కూడిన ప్రయాణం కల్పించేలా ఏసీ త్రీ టైర్, ఏసీ టూ టైర్, ఫస్ట్ ఏసీ తరగతులను ఏర్పాటు చేశారు. అన్ని కోచ్‌లలో కలిపి 823 మంది ప్రయాణించే అవకాశం ఉంటుంది. ఈ సర్వీసును వారానికి ఆరు రోజులు నడిపే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, గుంతకల్లు స్టేషన్లలో మాత్రమే ప్రస్తుతం హాల్టింగ్ ఉంటుందని వివరాలు సూచిస్తున్నాయి. ధర్మవరం, పుట్టపర్తి, హిందూపురం స్టేషన్లలో కూడా నిలుపుదల కల్పించాలని ప్రయాణికుల నుంచి డిమాండ్లు ఉన్నప్పటికీ, వాటిపై రైల్వేశాఖ నుంచి అనుకూల నిర్ణయం వచ్చినట్లు సమాచారం లేదు. రాయలసీమ నుంచి బెంగళూరు, ముంబై వైపు వెళ్లేవారికి ఈ రెండు స్టాపులు ప్రయాణ సౌలభ్యాన్ని అందించనున్నాయి. మార్గంలో సోలాపూర్, పుణె, కల్యాణ్, రాయచూర్, కలబుర్గి స్టేషన్లలోనూ రైలు ఆగనుంది. దేశంలో హౌరా--గువాహటి మార్గంలో తొలి వందే భారత్ స్లీపర్ సర్వీసు ప్రారంభమైన తర్వాత, బెంగళూరు--ముంబై మార్గంలో మరో సర్వీసు అందుబాటులోకి రానుండటం దక్షిణాది రైల్వే ప్రయాణికులకు ప్రాధాన్యమైన పరిణామంగా నిలవనుంది.

# తాగునీటికి ఢోకా లేకుండా చర్యలు.. రామప్ప చెరువును పరిశీలించిన సీతక్క

### ఎండలు ముదిరితే నీటి కష్టాలు.. ముందుగానే రంగంలోకి తెలంగాణ సర్కార్

### ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు సిద్ధం.. అధికారులకు సీతక్క కీలక ఆదేశాలు

### ఉపాధి హామీ పథకంలో చెక్‌డ్యామ్‌లు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యం

### రామప్ప చెరువులో 29 అడుగుల నీటి నిల్వ

### తాగునీటి అవసరాలకు అనుగుణంగా నీటి విడుదలకు చర్యలు

### ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు

**ములుగు, అక్టోబర్ 21 (నేటి ప్రస్థానం):** గ్రామాల్లో నీటి కొరతను తగ్గించేందుకు ఉపాధి హామీ పథకాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం, భవిష్యత్తు అవసరాల కోసం నిల్వ చేసుకోవడం ద్వారా నీటి వనరులను బలోపేతం చేయవచ్చని తెలిపారు. ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, చెక్‌డ్యామ్‌లు, నీటి కుంటల నిర్మాణంతో పాటు చెరువుల పునరుద్ధరణ, బోర్ల రీచార్జ్ పనులను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, గ్రామ ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో ఎండలు తీవ్రతరం కావడం, వర్షపాతం తగ్గడం వంటి పరిస్థితులు



ఏర్పడితే తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడంతో పాటు ప్రతి ప్రాంతంలో నీటి లభ్యతపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. ప్రజలకు తాగునీరు అందించడానికే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని రామప్ప చెరువు, డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టును సీతక్క సందర్శించి పరిశీలించారు. ప్రస్తుతం చెరువులో 29 అడుగుల మేర నీరు నిల్వ ఉందని వివరించారు. గోదావరి నుంచి నీటిని పంపింగ్ చేసి చెరువులు, పరిసర ప్రాంతాలకు అందించే అవకాశాలపై పరిశీలన జరుగుతోందని తెలిపారు. నీటి నిల్వలు, అవసరాలను సమీక్షించి మరో రెండు రోజుల్లో నీటిని విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రామప్ప చెరువులోని నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి ప్రజలకు తాగునీటిగా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట, మల్లంపల్లి ప్రాంతాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు కూడా సరఫరా చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నీటి లభ్యత, చెరువుల పరిస్థితి, భూగర్భ జలమట్టాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. వర్షపు నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాలను పెంచడం ద్వారా రానున్న రోజుల్లో నీటి అవసరాలను కొంతవరకు తీర్చుకోవచ్చని సీతక్క పేర్కొన్నారు. ఉపాధి హామీ కింద చేపట్టే సంరక్షణ పనులతో నీటి వనరులు మెరుగుపడటమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పని లభిస్తుందని తెలిపారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామస్థాయిలోనే నీటి సంరక్షణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి పరిణామాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని మంత్రి అన్నారు. వాతావరణ పరిస్థితుల వల్ల ఏర్పడే సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కోరారు. సాగునీటి అవసరాలతో పాటు తాగునీటి సరఫరాను సమతూకంతో నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

నేటి ప్రస్థానం
తెలుగు దినపత్రిక



# నేనేమీ ట్రావెల్ ఏజెంట్‌ను కాదు: రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్య

- ఆందోళనల వేళ రాహుల్ విదేశాలకు వెళ్లారంటూ బీజేపీ తీవ్ర విమర్శలు
- రాహుల్ పర్యటనను సమర్థించిన మరో కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్
- సీఈసీకి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల మధ్య ఈ పరిణామం

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనపై వస్తున్న వార్తలపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ ఆసక్తికరంగా స్పందించారు. రాహుల్ పర్యటన గురించి మీడియా ప్రశ్నించగా, "నేనేమీ ట్రావెల్ ఏజెంట్‌ను కాదు" అంటూ ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. బుధవారం తిరువనంతపురంలో శశిథరూర్ విలేకరులతో మాట్లాడుతూ "నేను ట్రావెల్ ఏజెంట్‌ను కాదు. ఆ ప్రశ్న నన్ను అడగటంలో అర్థం లేదు. నేను ఢిల్లీ వదిలి ఇక్కడికి ఎందుకు వచ్చాను? ప్రతి వ్యక్తికి కొన్ని బాధ్యతలు ఉంటాయి. కాబట్టి, నేను ఆ విషయంపై వ్యాఖ్యానించలేను" అని స్పష్టం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్)కు వ్యతిరేకంగా ఢిల్లీలో విపక్షాలు ఆందోళనలు చేస్తున్న సమయంలో రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లడంపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. రాహుల్ వియత్నాం వెళ్తున్న విమానంలో ఉన్నారంటూ ఒక వీడియోను బీజేపీ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. నిరసనలతో బాగా అలసిపోయినందువల్లే ఆయనకు విశ్రాంతి అవసరమైందని బీజేపీ నేత షానవాజ్ హుస్సేన్ ఎద్దేవా చేశారు. అయితే, రాహుల్ గాంధీ పర్యటనను కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ సమర్థించారు. ప్రధాని సహా ఇతర నేతలు విదేశాలకు వెళ్లడం లేదా అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారని నిలదీశారు. విదేశాల్లో రాహుల్ విద్యార్థులతో, మేధావులతో సమావేశమవుతారని, ఇంటర్వ్యూలు ఇస్తారని ఆయన గుర్తుచేశారు.

# ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి. రాష్ట్రంలో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని, వారిని అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, వైసీపీ చేసిన ఫిర్యాదులను, సమర్పించిన ఆధారాలను కేసుల వారీగా పరిశీలించి అక్టోబర్ 22వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

# పినరయి విజయన్ కుటుంబానికి సుప్రీంకోర్టులో ఊరట



సీఎంఆర్ఎల్-ఎక్సాలాజిక్ అవినీతి కేసులో కేరళ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత పినరయి విజయన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. విజయన్, ఆయన కుమార్తె వీణ, అల్లుడు పీఏ మహమ్మద్ రియాస్‌లపై కేరళ విజిలెన్స్ విభాగం చేస్తున్న దర్యాప్తుపై వారం రోజుల పాటు స్టే విధిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈరోజు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దసరా సెలవుల సందర్భంగా ప్రత్యేకంగా సమావేశమైన జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఎఫ్ఐఆర్‌ను సవాలు చేసేందుకు పిటిషనర్లకు అవకాశం నిరాకరిస్తూ కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. ఈ కేసులో వారం రోజుల్లోగా హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించి అప్పీల్ చేసుకునేందుకు వారికి అనుమతి ఇచ్చింది. కొచిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) నుంచి వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ సంస్థకు ఎలాంటి సేవలు అందించకుండానే రూ. 2.78 కోట్లకు పైగా అక్రమంగా చెల్లింపులు జరిగాయనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఈడీ ఇచ్చిన సమాచారం ఆధారంగా కేరళ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో (వీఏసీబీ) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. అయితే, తాము ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయడం లేదని, కేవలం దర్యాప్తును మాత్రమే వారం పాటు నిలిపివేస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీరుపై కూడా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "చట్టబద్ధమైన పరిమితులను దాటి జోక్యం చేసుకోవద్దు" అని హెచ్చరించింది. తదుపరి మధ్యంతర ఉత్తర్వులపై కేరళ హైకోర్టు స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది.

# నిత్యవసరాల ధరలకు కళ్లెం వేయండి: అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

- నిత్యవసరాల ధరల పెరుగుదలను నియంత్రించాలని సీఎం ఆదేశం
- ఎల్ నినో ప్రభావం ప్రజలపై పడకుండా చర్యలు తీసుకోవాలని సూచన
- పీఎం సూర్యఘర్ కనెక్షన్ల ఏర్పాటును వేగవంతం చేయాలన్న చంద్రబాబు
- ఇసుక, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం



రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించి, సామాన్య ప్రజలపై భారం పడకుండా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ధరలు పెరుగుతున్నాయని, దాని ప్రభావం రాష్ట్రంపై పడకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్)పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బియ్యం, కందిపప్పు, ఉల్లి, వంటనూనె, పంచదార వంటి నిత్యావసరాల ధరలు పెరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతు బజార్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బియ్యం అమ్మకాలపై ఆయన ఆరా తీశారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని అధికారులు వివరించగా.. దీపావళి, సంక్రాంతి పండుగల సమయంలో కూడా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందుబాటులో ఉంచే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. మార్కెట్‌లో ఉల్లిపాయల సరఫరాను మరింత పెంచి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఇళ్లపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఈ పథకం అమలులో జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో ఉన్నామని, దీన్ని మరింత మెరుగుపరచాలన్నారు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మరో తొమ్మిది లక్షల కనెక్షన్లు ఏర్పాటు చేయాల్సి ఉందని, దీని కోసం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. ఇసుక సరఫరాలోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం సూచించారు. పాలనలో టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే తక్షణమే సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం మరింత మెరుగుపడాలని చంద్రబాబు అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టైగర్ ష్రాఫ్‌పై కాల్పుల కేసులో కీలక పరిణామం.. మరో ఇద్దరు కీలక నిందితుల అరెస్ట్

- ఆయుధాల సరఫరాలో కీలక పాత్ర పోషించినట్లు అనుమానం
- మొత్తం 10కి చేరిన అరెస్టుల సంఖ్య
- అక్టోబర్ 18న ముంబైలోని జుహూలో కాల్పులు
- పలువురు బాలీవుడ్ ప్రముఖుల ఇళ్ల వద్ద రెక్కీ చేసినట్లు అనుమానం



బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై కాల్పుల ఘటనలో మరో ఇద్దరిని ముంబై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 10కి చేరింది. ఆయుధాల సరఫరాలో ఈ ఇద్దరు కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. వారిని హర్యానాలోని సోనిపట్ కోర్టులో హాజరుపరిచి, ట్రాన్సిట్ రిమాండ్ తీసుకున్న తర్వాత ముంబైకి తరలించనున్నారు. అక్టోబర్ 20న ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్‌కు చెందిన ఎన్‌డీఆర్ యూనిట్ ఈ కేసులో నలుగురిని అరెస్ట్ చేసింది. వారిలో కునాల్ (21), సుమిత్ (19) హర్యానాలోని సోనిపట్‌కు చెందినవారు. రాధ (23) ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌కు చెందినవారు కాగా, బబిత (23) ఆజంగఢ్‌కు చెందినవారు. అక్టోబర్ 18న ముంబైలోని జుహూ ప్రాంతంలో బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు టైగర్ ష్రాఫ్‌పై కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నటుడు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. డ్రైవర్‌కు మాత్రం తీవ్ర గాయాలయ్యాయి. కాల్పుల అనంతరం నిందితులు గుజరాత్‌లోని సూరత్‌కు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి జైపూర్ వెళ్లే రైలు ఎక్కి, ఆపై న్యూఢిల్లీకి చేరుకుని నేపాల్‌కు పారిపోవాలని ప్రణాళిక వేసినట్లు సమాచారం. అయితే, వారు ఆ ప్రణాళిక అమలు చేయకముందే రాజస్థాన్‌లోని కోటాలో ముంబై పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ వర్గాల సమాచారం ప్రకారం.. టైగర్ ష్రాఫ్‌పై దాడికి ముందు నిందితులు పలువురు బాలీవుడ్ ప్రముఖుల ఇళ్ల వద్ద రెక్కీ నిర్వహించినట్లు తెలుస్తోంది. అమితాబ్ బచ్చన్, సల్మాన్ ఖాన్ సహా పలువురు నటుల నివాసాలను పరిశీలించినట్లు సమాచారం. భద్రతా ఏర్పాట్లు తక్కువగా ఉన్న ప్రముఖులను లక్ష్యంగా చేసుకోవాలని నిందితులకు సూచనలు అందినట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. రెక్కీ కోసం ఆటోరిక్షా డ్రైవర్ల సాయం తీసుకున్నట్లు సమాచారం. అమితాబ్ బచ్చన్, అమీర్ ఖాన్, అక్షయ్ కుమార్, సల్మాన్ ఖాన్ నివాసాల వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ వివరాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# డ్రోన్ల ఆట కట్టించేందుకు ఆర్మీకి కొత్త రాడార్లు.. రూ.770 కోట్లతో ఒప్పందం

- భారత సైన్యం వైమానిక రక్షణ సామర్థ్యం పెంపే లక్ష్యం
- చిన్న, అతి చిన్న డ్రోన్లను గుర్తించి ట్రాక్ చేయగల రాడార్లు
- గగనతల లక్ష్యాలకు ప్రాధాన్యాన్ని నిర్ణయించే సాంకేతికత
- 2025-26లో రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.78 లక్షల కోట్ల
- రక్షణ ఎగుమతులు రూ.38,424 కోట్లకు పెరుగుదల



సరిహద్దుల్లో డ్రోన్ల ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత సైన్యానికి కొత్త రాడార్లు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకోసం రక్షణ మంత్రిత్వ శాఖ ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)తో రూ.770 కోట్ల విలువైన ఒప్పందం కుదుర్చుకుంది. ఇంప్రూవ్డ్ లో-లెవల్ లైట్‌వెయిట్ రాడార్ (రాూా=-×) వ్యవస్థలను సమకూర్చుకోవడమే ఈ ఒప్పందం లక్ష్యం. ఈ రాడార్లు సైన్యం వైమానిక రక్షణ సామర్థ్యాన్ని పెంచనున్నాయి. ఈ రాడార్లతో యుద్ధ విమానాల పరిమాణంలో ఉండే లక్ష్యాలతో పాటు చిన్న, అతి చిన్న డ్రోన్లను గుర్తించి వాటి కదలికలను పర్యవేక్షించవచ్చు. గగనతలంలో గుర్తించిన లక్ష్యాల్లో ఏవి ఎక్కువ ప్రాధాన్యంతో ఎదుర్కోవాలో నిర్ణయించేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. దీంతో మానవరహిత వైమానిక వ్యవస్థల (యూఏఎస్) నుంచి ఎదురయ్యే ముప్పులను ఎదుర్కోవడంలో సైన్యానికి సహాయం అందనుంది. రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీని పెంచాలన్న లక్ష్యంలో భాగంగా ఈ కొనుగోలు చేపట్టినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దీనివల్ల దేశీయ రక్షణ పరిశ్రమతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు (ఎంఎస్ఎంఈలు) కూడా అవకాశాలు పెరిగే వీలుంది. గత దశాబ్దంలో భారత్ రక్షణ ఉత్పత్తుల తయారీలో గణనీయమైన వృద్ధిని సాధించింది. అధికారిక గణాంకాల ప్రకారం.. 2013-14 ఆర్థిక సంవత్సరంలో రూ.4,746 కోట్లుగా ఉన్న రక్షణ ఉత్పత్తుల విలువ 2025-26లో రూ.1.78 లక్షల కోట్లకు చేరింది. అదే సమయంలో రక్షణ ఎగుమతులు రూ.686 కోట్ల నుంచి రూ.38,424 కోట్లకు పెరిగాయి. భారత రక్షణ పరికరాలు ప్రస్తుతం 80కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2029 నాటికి ఏటా రూ.3 లక్షల కోట్ల రక్షణ ఉత్పత్తుల తయారీ, రూ.50 వేల కోట్ల ఎగుమతులు సాధించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధికి కేటాయింపులను కూడా పెంచింది.

# తెలంగాణలో మద్యం అమ్మకాల జోరు.. 19 రోజుల్లోనే రూ.2,054 కోట్లు

- గత ఏడాదితో పోలిస్తే 37.02 శాతం వృద్ధి
- బీర్ల అమ్మకాల్లో 41 శాతానికి పైగా పెరుగుదల
- 30.37 లక్షల కేసులకు చేరిన బీర్ల విక్రయాలు
- అక్టోబర్ 19న రూ.303.40 కోట్ల విక్రయాలు

తెలంగాణలో దసరా పండుగ సీజన్‌లో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. అక్టోబర్ 1 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా రూ.2,054.51 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే విక్రయాలు 37.02 శాతం పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడించాయి. పండుగ వేళ బీర్లకు డిమాండ్ గణనీయంగా పెరగడం ఈసారి ప్రత్యేకంగా కనిపించింది. ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (×వీఖీూ)తో పోలిస్తే బీర్ల విక్రయాలు వేగంగా పెరిగాయి. గత ఏడాది అక్టోబర్ 1 నుంచి 19 వరకు 21.55 లక్షల కేసుల బీర్లు అమ్ముడవగా, ఈ ఏడాది ఆ సంఖ్య 30.37 లక్షల కేసులకు చేరింది. దీంతో బీర్ల అమ్మకాల్లో 41 శాతానికి పైగా వృద్ధి నమోదైంది. ఇక ×వీఖీూ విక్రయాలు గత ఏడాది 14.16 లక్షల కేసులుగా ఉండగా, ఈసారి 18.38 లక్షల కేసులకు పెరిగాయి. అక్టోబర్ 19న రాష్ట్రంలో ఒక్కరోజే రూ.303.40 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. పండుగ సీజన్ ప్రారంభంలో అమ్మకాలు నెమ్మదిగా సాగినా, రెండో వారం నుంచి వేగం పుంజుకున్నాయి. అక్టోబర్ 16 నాటికి మొత్తం విక్రయాల విలువ రూ.1,527.85 కోట్లుగా ఉండగా, మరో మూడు రోజుల్లోనే రూ.2,000 కోట్ల మార్కును దాటింది. అక్టోబర్ 19 వరకు నమోదైన గణాంకాల ఆధారంగానే ఈ వివరాలను ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.





## ఉద్ధవ్‌పై ఎన్డీయే ఎదురుదాడి.. 'అధికార మార్పిడి' వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం

శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే చేసిన 'అధికార మార్పిడి', 'కాషాయ గుర్తింపు' వ్యాఖ్యలపై ఎన్డీయే కూటమి నేతలు తీవ్రంగా స్పందించారు. ఆయన మాటలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని, తిరస్కరించడం ఖాయమని స్పష్టం చేశారు. ముంబైలోని చరిత్రాత్మక ఛత్రపతి శివాజీ మహారాజ్ పార్క్‌లో దసరా సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఉద్ధవ్ థాకరే ఈ వ్యాఖ్యలు చేశారు. దసరా ర్యాలీలో ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ.. తాము అధికార మార్పిడి కోసమే ఇక్కడకు వచ్చామని ప్రకటించారు. ప్రజా ప్రయోజనాలను విస్మరించిన ఏ ప్రభుత్వాన్నైనా మార్చాల్సిందేనని అన్నారు. "కాషాయం మా గుర్తింపు. దానిని ఎవరూ మా నుంచి దొంగిలించలేరు. ఈ పవిత్ర కాషాయ పతాకాన్ని మహారాష్ట్ర అసెంబ్లీపైనే కాకుండా, ఢిల్లీ పీఠంపై కూడా ఎగరేయాలి" అని ఉద్ఘాటించారు. ఉద్ధవ్ థాకరే వ్యాఖ్యలపై ఎన్డీయే నేతలు తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగారు. బీజేపీ ఎమ్మెల్యే రామ్ కదమ్ మాట్లాడుతూ "ఉద్ధవ్ ప్రసంగంలో 'ఆపరేషన్ టైగర్ 3' భయం స్పష్టంగా కనిపించింది. హిందుత్వాన్ని వదిలిపెట్టాననే పశ్చాత్తాపం ఆయన మాటల్లో కొట్టొచ్చినట్లు కనపడింది. అందుకే పదేపదే కాషాయం అనే పదాన్ని, ఛత్రపతి శివాజీ మహారాజ్ పేరును ఉచ్చరించారు" అని అన్నారు. సనాతన ధర్మాన్ని కించపరుస్తూ, కాషాయానికి ఉగ్రవాదాన్ని ముడిపెట్టే రాహుల్ గాంధీతో చేతులు కలపడం, అఫ్జల్ గురును కీర్తించే ఉమర్ ఖలీద్ వంటి వారికి మద్దతివ్వడం ఉద్ధవ్ థాకరే ద్వంద్వ వైఖరికి నిదర్శనమని రామ్ కదమ్ విమర్శించారు. శివసేన అధికార ప్రతినిధి షైనా ఎన్సీ స్పందిస్తూ, "ఉద్ధవ్ 'స్కార్ఫ్ ధరించే' హిందుత్వం వద్దంటున్నారు. కానీ 2019లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నప్పుడు 'టోపీ ధరించే' హిందుత్వాన్ని స్వీకరించారు కదా?" అని ప్రశ్నించారు. "బాలాసాహెబ్ థాకరే గర్వంగా హిందువులమని చెప్పమన్నారు. కానీ ఉద్ధవ్ మాత్రం గర్వంగా అధికార మార్పిడి కోసం పనిచేయాలని చెబుతున్నారు. ఒకరిది నిజమైన హిందుత్వం అయితే, మరొకరిది నకిలీ సెక్యులరిజం" అని ఆమె తెలిపారు. శివసేన రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవరా మాట్లాడుతూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు, పౌరులకు ఉంటుందని, అయితే ఉద్ధవ్ ఉపయోగించిన భాష ఆమోదయోగ్యం కాదని అన్నారు. "ఫ్రాన్స్, అల్బేనియా, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాలతో పరిస్థితులను పోల్చడం ద్వారా అశాంతి, హింసను ప్రేరేపించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని భారత ప్రజలు ఎప్పటికీ అంగీకరించరు. మార్పు తీసుకురావాలనుకుంటే ఎన్నికల ద్వారా, ప్రజల ఓట్లతో రావాలి కానీ ఇలా కాదు" అని ఆయన స్పష్టం చేశారు.

## మీరు జెన్ జీ కాదు: సీజేపీ నేతలతో ఢిల్లీ హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు




కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా తమ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపును సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం వెనక్కి తీసుకున్నారు. ప్రత్యామ్నాయ న్యాయపరమైన మార్గాలు అందుబాటులో ఉండగా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ధర్మాసనం ప్రశ్నించడంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన కేసులో అరెస్టయిన సౌరవ్ దాస్ (27), అశుతోష్ రంకా (32) జ్యుడీషియల్ కస్టడీని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అక్టోబర్ 19న మరో రెండు రోజులు పొడిగించారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పిటిషనర్ల వయసు గురించి న్యాయవాది చెప్పగా, 'అయితే మీరు జెన్ జీ కాదు' అని అన్నారు. రివిజన్ పిటిషన్ వేసే అవకాశం ఉన్నప్పుడు, ఆర్టికల్ 226 కింద నేరుగా హైకోర్టుకు రావడంపై ఆయన ప్రశ్నించారు. "ఈ పిటిషన్‌ను ఉపసంహరించుకుని, మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ ఫలితం కోసం వేచి చూడటం మంచిది" అని ధర్మాసనం సూచించింది. హైకోర్టు సూచనను పరిగణనలోకి తీసుకున్న పిటిషనర్లు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో వారి పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

## సుప్రీం ఆదేశాలు మాకు బూస్ట్ ఇచ్చాయి: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు తమ పార్టీకి ఎంతో బూస్ట్ ఇచ్చాయని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. ఈ తీర్పు నేపథ్యంలో 19 మున్సిపాలిటీలలో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేసి గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ... నామినేషన్ల ప్రక్రియలో వైసీపీ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. తమ వారిని నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకోవడం, గందరగోళం సృష్టించడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని అన్నారు. అదే సమయంలో టీడీపీ నేతలు సులభంగా నామినేషన్లు వేసేందుకు పోలీసులు సహకరించారని విమర్శించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వైసీపీ నేతలు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసి, నోటీసులు జారీ చేస్తున్నారని పెద్దిరెడ్డి ఆరోపించారు. ఎంపీ మిథున్ రెడ్డిని ఐదు కేసుల్లో ఏ-1గా చేర్చారని ఆయన తెలిపారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, కేసులు పెట్టినా తమ విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు జోక్యంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామని, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించి, అభ్యర్థులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

## జంతర్ మంతర్ కేసులో సీజేపీ నేతలకు ఊరట.. విడుదలకు కోర్టు ఆదేశాలు

**సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాకు ఊరట**
**విడుదలకు ఎస్ఈఎం కోర్టు ఆదేశాలు**
**కస్టడీ పొడిగింపుపై హైకోర్టులో పిటిషన్ ఉపసంహరణ**
**జంతర్ మంతర్ చొరబాటు కేసులో అరెస్టు**
**ఎస్ఐఆర్‌పై నిరసన సందర్భంగా నినాదాలు**



జంతర్ మంతర్ చొరబాటు కేసులో అరెస్టయిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాకు ఊరట లభించింది. వారిని విడుదల చేయాలని ప్రత్యేక కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ (ఎస్ఈఎం) కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. గతంలో విధించిన జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో పోలీసులు వారిని మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్ నుంచి ఎస్ఈఎం కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ విచారణకు ముందు సీజేపీ న్యాయ వ్యవహారాల విభాగం అధిపతి రత్నా సింగ్ కూడా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అంతకుముందు తమ విడుదలను కోరుతూ ఎస్ఈఎం కోర్టు కస్టడీని పొడిగించడాన్ని సవాలు చేస్తూ దాస్, రంకా దాఖలు చేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు ఢిల్లీ హైకోర్టు అనుమతించింది. అయితే కేసులోని అంశాలపై ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు. జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం.. ముందుగా ఎస్ఈఎం కోర్టులో జరిగే విచారణ కోసం వేచి ఉండాలని, ఆ తర్వాత అవసరమైతే తగిన న్యాయపరమైన మార్గాన్ని ఎంచుకోవాలని వారి తరఫు న్యాయవాదులకు సూచించింది. అక్కడే ఉపశమనం లభిస్తే హైకోర్టులో పిటిషన్‌పై విచారణ కొనసాగించాల్సిన అవసరం ఉండదని పేర్కొంది. సోమవారం ఎస్ఈఎం రీతూ రాజ్ ఈ ఇద్దరి జ్యుడీషియల్ కస్టడీని అక్టోబర్ 21 వరకు పొడిగించారు. వారి ప్రవర్తన వల్ల శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందని ఆ సందర్భంగా పేర్కొన్నారు. అక్టోబర్ 11న నైరుతి ఢిల్లీ జిల్లాలోని ఎస్ఈఎం ముందు సమర్పించిన బాండ్ల నిబంధనలను వారు ఉల్లంఘించారని, ప్రస్తుత కేసులోనూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించారని కోర్టు తన ఉత్తర్వుల్లో నమోదు చేసింది. దర్యాప్తు అధికారి సమర్పించిన వివరాలను ప్రస్తావిస్తూ.. శాంతిభద్రతలకు భంగం కలిగే ప్రమాదం ఉందన్న ఆందోళనను కూడా పరిగణనలోకి తీసుకుంది. గతంలో సమర్పించిన పూచీకత్తులు విచారణలో సరైనవి కావని తేలడంతో కొత్త పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాతో పాటు సీజేపీ సభ్యుడు అజింక్య షిండే సహా మొత్తం 14 మందిని అక్టోబర్ 13న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రైవేటు ప్రాంగణం నుంచి జంతర్ మంతర్‌లోకి ప్రవేశించి, విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అడ్డంకులు కలిగించారన్నది వారిపై ఉన్న ఆరోపణ. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అక్రమాలు జరిగాయంటూ సీజేపీ సభ్యులు నిరసన చేపట్టి, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు, వీరిని విడుదల చేస్తే చట్ట ఉల్లంఘనలు మళ్లీ జరిగే అవకాశం ఉందని, ఇతరులను కూడా ప్రేరేపించవచ్చని పేర్కొంటూ ఢిల్లీ పోలీసులు గతంలో విడుదలను వ్యతిరేకించారు.

## ఎన్నికలంటే వైసీపీకి భయం, కేసులతో అడ్డుకునే కుట్ర

- ఎన్నికలను అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందన్న పల్లా శ్రీనివాస్
- స్థానిక ఎన్నికల ప్రక్రియను నిలిపేందుకు 60కి పైగా పిటిషన్లు
- కడప జిల్లాలో ఉద్రిక్తతలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం
- న్యాయస్థానాల ఆదేశాలకు కట్టుబడి ఉంటామన్న టీడీపీ
- మెగా డీఎస్సీ, అమరావతి విషయంలోనూ అడ్డంకులు సృష్టించారని ఆరోపణ



ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం లేకనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) కేసులు, వివాదాలతో స్థానిక ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. ఒకవైపు క్షేత్రస్థాయిలో ఉద్రిక్తతలు సృష్టించడం, మరోవైపు వాటినే సాకుగా చూపి న్యాయస్థానాలను ఆశ్రయించడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజాక్షేత్రంలో ఆదరణ కోల్పోయిన వైఎస్ జగన్, కోర్టుల ద్వారా ఎన్నికలకు ఆటంకాలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు కల్పించేందుకు బీసీ రిజర్వేషన్లు, ఎస్ఐఆర్ వంటి అంశాలపై వైసీపీ దాదాపు 60 పిటిషన్లు వేసిందని పల్లా ఆరోపించారు. ప్రజల వద్దకు వెళ్లి మద్దతు కోరాల్సిన పార్టీ, న్యాయపరమైన వివాదాలతో ఎన్నికలను నిలువరించాలని చూడటం విడ్డూరంగా ఉందని అన్నారు. సుప్రీంకోర్టు పట్ల తమకు అత్యంత గౌరవం ఉందని, న్యాయస్థానం ఇచ్చే తీర్పులకు టీడీపీ కట్టుబడి ఉంటుందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఎన్నికల గడువు పొడిగింపుపై నిర్ణయం తీసుకోవాల్సింది రాష్ట్ర ఎన్నికల సంఘమేనని, ఈ విషయంలో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. న్యాయస్థానాల ఆదేశాలపై అనవసర రాజకీయాలు చేయడం తగదన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో స్థానిక ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతాయని తాము ముందే ఊహించామని పల్లా పేర్కొన్నారు. రాజంపేట, ప్రొద్దుటూరు, పులివెందుల, కమలాపురం సహా పలు ప్రాంతాల్లో వైసీపీ ముఠాలు ఉద్రిక్తతలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. బెంగళూరులో కూర్చొని వ్యూహాలు రచిస్తూ, ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులను రప్పించి అలజడులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఈ ఘటనలనే సాకుగా చూపి రాష్ట్రవ్యాప్తంగా విధ్వంసం జరుగుతోందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. పులివెందులలో దశాబ్దాలుగా ఉన్న వైసీపీ ఆధిపత్యాన్ని ఎదుర్కొని టీడీపీ శ్రేణులు నిలబడ్డాయని, ఇప్పుడు అక్కడ ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితి రావడం వైసీపీ నేతలకు ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. కేవలం ఎన్నికలే కాకుండా, మెగా డీఎస్సీ నియామకాలు, అమరావతి, పోలవరం వంటి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం కూడా వైసీపీకి అలవాటుగా మారిందని పల్లా దుయ్యబట్టారు. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న నేతలున్న పార్టీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని పల్లా ఎద్దేవా చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు 11 స్థానాలకే పరిమితం చేసినా వైసీపీకి ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజాస్వామ్యబద్ధంగా వైసీపీ దౌర్జన్యాలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రజాతీర్పును ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

## ఇరాన్‌తో యుద్ధం.. తండ్రికి ట్రంప్ జూనియర్ రహస్య విన్నపం!

- ఇరాన్‌తో సైనిక ఘర్షణను డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడి
- ఈ విషయాన్ని ఆయన తన తండ్రి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో నేరుగా చెప్పినట్లు సమాచారం
- 'ది అట్లాంటిక్' మ్యాగజైన్ కథనంతో ఈ రహస్య విషయం బయటకు వచ్చింది
- బహిరంగంగా తండ్రికి మద్దతు ప్రకటిస్తూనే, రహస్యంగా మాత్రం యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారు
- ఇరాన్ విషయంలో ట్రంప్ విధానాలపై అమెరికన్లలో మద్దతు తగ్గుతున్నట్లు సర్వేలో వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సొంత కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్, ఇరాన్‌తో సైనిక ఘర్షణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రముఖ 'ది అట్లాంటిక్' మ్యాగజైన్ ఒక సంచలన కథనాన్ని ప్రచురించింది. ఈ విషయంలో తన అభిప్రాయాలను ట్రంప్‌తో నేరుగా పంచుకున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ పరిణామం ట్రంప్ అనుకూల వర్గాల్లోనే భిన్నాభిప్రాయాలు ఉన్నాయనే వాదనకు బలం చేకూరుస్తోంది. ఈ కథనం ప్రకారం.. ట్రంప్ జూనియర్‌తో మాట్లాడిన ఇద్దరు వ్యక్తులు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఆయన మొదటి నుంచి ఇరాన్‌తో యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారని, మధ్యప్రాచ్యంలో మరో యుద్ధంలో అమెరికా చిక్కుకోవడం అనవసరమని భావిస్తున్నారని వారు తెలిపారు. తండ్రితో బహిరంగంగా విభేదించడం ఇష్టం లేక, ఆయన ఈ అభిప్రాయాలను వ్యక్తిగతంగానే ఉంచుకున్నారని ట్రంప్ జూనియర్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే ఒక వ్యక్తి తెలిపారు. అయితే, ఈ కథనంపై వ్యాఖ్యానించడానికి ట్రంప్ జూనియర్ ప్రతినిధి నిరాకరించగా, వైట్ హౌస్ కూడా నేరుగా స్పందించలేదు. ఆసక్తికరంగా, ట్రంప్ జూనియర్ రహస్య అభిప్రాయాలకు, ఆయన బహిరంగ వ్యాఖ్యలకు పొంతన లేదు. 2024 ఏప్రిల్‌లో ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసినప్పుడు, "ట్రంప్ వల్లే ఇరాన్‌తో పూర్తిస్థాయి యుద్ధం వస్తుందని అన్నారు కదా? ఇప్పుడు తెలుస్తోంది.. ట్రంప్ లాంటి బలమైన నాయకుడి అవసరం ఎంత ఉందో" అని ఆయన 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. ఇరాన్‌తో యుద్ధం విషయంలో 'మాగా' ఉద్యమంలోనే భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ట్రంప్ జూనియర్‌కు సన్నిహితుడైన దివంగత చార్లీ కిర్క్ వంటి వారు కూడా సైనిక జోక్యాన్ని బహిరంగంగా వ్యతిరేకించారు. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో వంటి ఉన్నతాధికారులు కూడా మొదట్లో ఈ యుద్ధ వ్యూహంపై అంతర్గతంగా సందేహాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు, ప్యూ రీసెర్చ్ సెంటర్ 2026 అక్టోబర్ 4న విడుదల చేసిన సర్వే ప్రకారం.. ఇరాన్ సంక్షోభాన్ని ట్రంప్ నిర్వహిస్తున్న తీరును 65 శాతం మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారు. కేవలం 33 శాతం మాత్రమే మద్దతు తెలుపుతున్నారు. రిపబ్లికన్లలో కూడా మద్దతు 63 శాతానికి పడిపోయింది. ఈ యుద్ధం ఏడాదికి పైగా కొనసాగుతుందని దాదాపు సగం మంది అమెరికన్లు భావిస్తున్నారు. వివియన్ సలామా, యాష్లే పార్కర్ రాసిన ఈ కథనం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# కీళ్లెంచి మేలెంచేలా...!

**కీళ్లవాతం (ఆర్థరైటిస్) అన్న మాట వినగానే మోకాళ్ల నొప్పులు, నడవడం కష్టంగా ఉన్న వయసు పైబడిన వ్యక్తి చిత్రం మనసులో మెదులుతుంది. అయితే ఆర్థరైటిస్ అనేది కేవలం వృద్ధాప్యం వల్ల వచ్చే వ్యాధి కాదు. కీళ్లు, ఎముకలు, కండరాలు, లిగమెంట్ల కణజాలాలను ప్రభావితం చేసే ఈ సమస్య పుట్టబోయే శిశువుల నుంచి పెద్దవయసు వారి వరకు ఎవరికైనా రావచ్చు. వ్యాధినిరోధక వ్యవస్థ సొంత కణాలను పరాయివిగా భావించి దాడి చేయడం సహా అనేక కారణాలతో ఇది వస్తుంది.**



వెద్యవిజ్ఞానం అభివృద్ధి చెందేకొద్దీ ఈ రుమాటిక్ వ్యాధులు కేవలం కీళ్లనే కాకుండా మొత్తం దేహాన్ని ప్రభావితం చేయగలవని తెలిసింది. ఒకప్పుడు నొప్పి నివారణ మందులతో అదుపు చేసేవాటికి ఇప్పుడు అనేక ఆధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. రేపు (అక్టోబరు12న) వరల్డ్ ఆర్థరైటిస్ డే సందర్భంగా ఈ సరికొత్త చికిత్సలపై అవగాహన కోసం ఈ కథనం. రుమటాయిడ్ ఆర్థరైటిస్ ప్రధానంగా కీళ్లకు సంబంధించిన వ్యాధి అయినప్పటికీ గుండె, రక్తనాళాలు, ఊపిరితిత్తులు, కళ్లు, చర్మం వంటి ఇతర అవయవాలనూ ప్రభావితం చేయవచ్చు. సోరియాటిక్ ఆర్థరైటిస్‌లో చర్మంతో పాటు కీళ్లు, వెన్నెముక, పేగులూ ప్రభావితమవుతాయి. స్పాండిలో ఆర్థరైటిస్‌లో వెన్నుముకతో పాటు కళ్లలో వాపు (యువైటిస్), పేగువాపు కనిపించవచ్చు. లూపస్ అనేది కిడ్నీలు, మెదడు, గుండె, ఊపిరితిత్తులు, చర్మం వంటి అనేక అవయవాలను ప్రభావితం చేయగలదు. అందువల్ల ఆర్థరైటిస్‌లో వ్యాధి ఏ రకమో తెలుసుకోవడంతో పాటు అది ఏ అవయవాలను ప్రభావితం చేస్తోందో గుర్తించి నిరంతరం పర్యవేక్షించడం కీలకం. అందుకే ఇప్పుడు రుమటాలజిస్టులు కేవలం కీళ్లనొప్పికి చికిత్స చేయకుండా, అవసరాన్ని బట్టి కార్డియాలజిస్టులు, నెఫ్రాలజిస్టులు, పల్మనాలజిస్టులు, గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు, డర్మటాలజిస్టులతో కలిసి సంయుక్తంగా చికిత్స అందిస్తున్నారు.

**వ్యాధి నియంత్రించే దిశగా...**

ఒకప్పుడు ఆర్థరైటిస్ చికిత్సలో ప్రధాన లక్ష్యం నొప్పి, వాపును తగ్గించి ఉపశమనం కలిగించడమే. వ్యాధి ముదిరి కీళ్లు తీవ్రంగా దెబ్బతిన్నప్పుడు శస్త్రచికిత్స కూడా అవసరమయ్యేది. అయితే లక్షణాలు తగ్గినా వ్యాధి లోపల కొనసాగుతూ కీళ్లకు శాశ్వత నష్టం, కదలికల పరిమితి, చివరకు వైకల్యానికి దారితీసే అవకాశం ఉండేది. ప్రస్తుతం చికిత్స లక్ష్యం కేవలం లక్షణాలను తగ్గించడం నుంచి వ్యాధినే నియంత్రించడం వైపునకు మారింది.

**వ్యాధి పురోగతిని మార్చే మందుల ఆవిర్భావం...**

నొప్పి నివారణ మందుల నుంచి వ్యాధిని అదుపు చేసే డిసీజ్ మాడిఫైయింగ్ యాంటీ రుమాటిక్ డ్రగ్స్ (డీఎమ్ఆర్‌డీఎస్) వరకు వచ్చిన పరిణామం ఆర్థరైటిస్ చికిత్సలో కీలకమైన ముందడుగు. ఇవి కేవలం నొప్పిని తగ్గించడమే కాకుండా వ్యాధికి కారణమయ్యే వ్యాధినిరోధక వ్యవస్థలోని అసాధారణతలను నియంత్రించి కీళ్లవాపు, నొప్పిని తగ్గించడంతో పాటు భవిష్యత్తులో కీళ్లకు జరిగే నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. మెథోట్రెక్సేట్‌తో పాటు లెఫ్లునోమైడ్, సల్ఫాసాలజైన్ వంటి డీఎమ్ఆర్‌డీఎస్‌లు అందుబాటులోకి వచ్చాయి.

**అలస్యం చేయకుండా చికిత్స ...**

రుమటాయిడ్ ఆర్థరైటిస్‌లో చికిత్స ఆలస్యం అయితే కీళ్లలో శాశ్వత మార్పులు, వైకల్యాలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఒకసారి జరిగిన నష్టాన్ని తర్వాత మందులతో పూర్తిగా వెనక్కి తీసుకురావడం చాలా సందర్భాల్లో సాధ్యం కాక?ోవచ్చు. అందుకే ముందస్తు నిర్ధారణ, ముందస్తు చికిత్సకు ?ర?్ధాన్యం పెరిగింది. చికిత్స లక్ష్యం కీళ్ల శాశ్వత నష్టాన్ని, వైకల్యాన్ని నివారించడం, బాధితులు తమ రోజువారీ పనులను స్వయంగా చేసుకునేలా చూడడం, కుటుంబ, సామాజిక జీవితంపై వ్యాధి ప్రభావాన్ని తగ్గించడం వైపునకు మారింది. దీనినే 'ట్రీట్ టు టార్గెట్' విధానం అంటారు. ఇదే ఆలోచన బయలాజిక్స్ చికిత్సకు దారితీసింది.

**చికిత్సలో మరో విప్లవం...**

డీఎమ్ఆర్‌డీఎస్‌లతో చికిత్సలో కీలకమైన మార్పు వచ్చినప్పటికీ కొంతమందిలో వ్యాధి పూర్తిగా అదుపులోకి రా(లే)దు. ముఖ్యంగా తీవ్రమైన రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, సిస్టమిక్ లూపస్ అరిథెమటోసస్ (ఎస్ఎల్‌ఈ) వంటి వ్యాధుల్లో ఇలా జరగవచ్చు. ఆటోఇమ్యూన్ వ్యాధుల్లో సొంత కణజాలంపై దాడికి కారణమయ్యే ప్రత్యేక కణాలు, రసాయన పదార్థాలు, సంకేత మార్గాలను శాస్త్రవేత్తలు గుర్తించారు.

దాంతో మొత్తం వ్యాధినిరోధక వ్యవస్థను అణచివేయకుండా, వ్యాధికి కారణమయ్యే నిర్దిష్ట మార్గాలను మాత్రమే లక్ష్యంగా చేసుకునే 'బయలాజిక్స్' అభివృద్ధి చెందాయి. టీఎన్ఎఫ్, ఐఎల్--6 వంటి ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమయ్యే మార్గాలను బ్లాక్ చేయడం ద్వారా వ్యాధిని నియంత్రించే ఈ చికిత్సలు కీళ్ల నష్టాన్ని తగ్గించడంతో పాటు శారీరక సామర్థ్యాలను కాపాడుకోవడానికీ సహాయపడుతున్నాయి.

**చికిత్సలో మరో ముందడుగు**

బయలాజిక్స్ తర్వాత కణాల్లో వాపును కలిగించే నిర్దిష్ట సంకేత మార్గాలను లక్ష్యంగా చేసుకునే టార్గెటెడ్ థెరపీలు అందుబాటులోకి రావడంతో ఒకప్పుడు వైకల్యం తప్పదనిపించిన రుమటాయిడ్ ఆర్థరైటిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్, ఎస్ఎల్‌ఈ వంటి ఆటోఇమ్యూన్ రుమాటిక్ వ్యాధుల్లో వ్యాధిని అదుపులో ఉంచుకుని సాధారణ జీవితం గడపగలిగే అవకాశాలు పెరిగాయి.

**ఒక్కో బాధితుడికి ఒక్కోరకమైన చికిత్స**

ఆర్థరైటిస్ బాధితులందరికీ ఒకే రకమైన చికిత్స సరిపోదు. ఉదాహరణకు సోరియాటిక్ ఆర్థరైటిస్‌లో ఒకరికి చర్మసమస్య తీవ్రంగా ఉంటే, మరొకరిలో వెన్నెముక లేదా కంటి సమస్య ఎక్కువగా ఉండవచ్చు.

అందుకే ఇప్పుడు వ్యాధి పేరును మాత్రమే కాకుండా దాని తీవ్రత, బాధితుడి ఇతర ఆరోగ్య సమస్యలు, గతంలో ఏ మందులకు ఎలా స్పందించారు, భవిష్యత్తులో ఏ రకమైన ముప్పు ఉండవచ్చు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని చికిత్సను నిర్ణయిస్తున్నారు. ఆధునిక రుమటాలజీలో ఇదో కీలక మార్పు.

**టార్గెటెడ్ చికిత్స నుంచి 'ఇమ్యూన్ రీసెట్' వరకు**

వ్యాధినిరోధక వ్యవస్థ పనితీరును మరింత కచ్చితంగా నియంత్రించే చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. అందులో'ఇమ్యూన్ రీసెట్'ఒకటి.

**ఇమ్యూన్ రీసెట్ అంటే...**

కేవలం వ్యాధినిరోధక వ్యవస్థను అణచకుండా, తప్పుదారి పట్టిన కొన్ని రిసె??టార్లను తిరిగి సాధారణ స్థితికి తీసుకురావడమే 'ఇమ్యూన్ రీసెట్. సాధారణ చికిత్సలకు స్పందించని కొన్ని తీవ్రమైన ఆర్థరైటిస్ రకాలలో కార్ట్--టీ, స్టెమ్‌సెల్స్ వంటి ఆధునిక సెల్ థెరపీలలో బాధితుడి వ్యాధినిరోధక కణాలను బయటకు తీసి, వాటిలో ప్రత్యేక మార్పులు చేసి వ్యాధికి కారణమయ్యే కణాలను లక్ష్యంగా చేసుకునేలా చేసి తిరిగి శరీరంలోకి పంపిస్తారు.

అయితే ఇవి సాధారణ ఆర్థరైటిస్‌కు ఇచ్చే చికిత్సలు కావు. అధిక ఖర్చు, ఇన్ఫెక్షన్ల ప్రమాదం, దీర్ఘకాలిక ప్రభావాలు వంటి అంశాల కారణంగా అత్యంత ఎంపిక చేసిన పరిస్థితుల్లో నిపుణుల పర్యవేక్షణలోనే వీటిని ఉపయోగించాలి.

**అవగాహనే ఒకరకంగా నివారణ కూడా...**

నొప్పిని, వాపును నిర్లక్ష్యం చేయకండి. లక్షణాలను వయసుకు ఆ?దించడం సరికాదు. ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స పొందడం అవసరం. అవగాహన ఉన్నప్పుడు చికిత్సలో ఆలస్యం తగ్గుతుంది. ఫలితంగా వ్యాధి వల్ల కలిగే నష్టాన్ని నివారించే అవకాశం పెరుగుతుంది. ఇందుకు వీలైనంత త్వరగా వ్యాధిని గుర్తించడమన్నది ఎంతగానో అవసరం.

అలా త్వరగా గుర్తించడంతో పాటు ఈ ఆధునిక ఔషధాలూ, సాంకేతికతల పురోగతితో... ఆర్థరైటిస్ వచ్చినప్పటికీ అసలు నొప్పి అన్నదే దాదాపుగా లేనట్టుగా... వ్యాధి లేనప్పటంత సౌకర్యంగా ఉండాలన్న పేషెంట్ల కల... ఈ ఏడాది థీమ్ 'అచీవ్ యువర్ డ్రీమ్స్' సాకారమవుతుందన్న ఆశారేఖ కనిపిస్తోంది.



## నాన్‌స్టిక్ గిన్నెలు వాడుతున్నారా?

నాన్‌స్టిక్ పాత్రలు కొన్న సమయంలో వాటిపై ఒక స్టిక్కర్ ఉంటుంది. దాన్ని డైరెక్ట్ పీకేస్తే మొత్తం రాదు. కొద్దిగా ఆ గిన్నెకే అతుక్కుపోతుంది. అందుకే స్టిక్కర్ పీకేసే ముందు స్టవ్‌పై పెట్టి కాసేపు వేడి చేయాలి. ఆ తర్వాత స్టిక్కర్‌ను పీకేస్తే ఈజీగా వచ్చేస్తుంది. ఆ తర్వాత వేడి నీళ్లతో శుభ్రం చేసి ఆరబెట్టాలి. నాన్‌స్టిక్ పాత్రలు కొన్న సమయంలో వాటిపై ఒక స్టిక్కర్ ఉంటుంది. దాన్ని డైరెక్ట్ పీకేస్తే మొత్తం రాదు. కొద్దిగా ఆ గిన్నెకే అతుక్కుపోతుంది. అందుకే స్టిక్కర్ పీకేసే ముందు స్టవ్‌పై పెట్టి కాసేపు వేడి చేయాలి. ఆ తర్వాత స్టిక్కర్‌ను పీకేస్తే ఈజీగా వచ్చేస్తుంది. ఆ తర్వాత వేడి నీళ్లతో శుభ్రం చేసి ఆరబెట్టాలి. 2/9నాన్‌స్టిక్ పాత్రలపై వంట చేయడం సులువు. ఒకసారి వండిన తర్వాత వాటిని కడగడం కూడా ఈజీనే. అందుకే చాలామంది మహిళలు నాన్‌స్టిక్ పాత్రనే వాడతారు. అయితే మామూలు పాత్రల్లా వీటిని ఇష్టం వచ్చినట్లు వాడితే మాత్రం త్వరగా పాడైపోతాయి. వాటిపై ఉండే టెఫ్లాన్ కోటింగ్ పోయి పనికి రాకుండా పోతాయి. అందుకే నాన్‌స్టిక్ పాత్రలు వాడేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అప్పుడే నాన్‌స్టిక్ పాత్రలు ఎక్కువ కాలం మన్నుతాయి. ఆ జాగ్రత్తలు ఏంటంటే..నాన్‌స్టిక్ పాత్రలపై వంట చేయడం సులువు. ఒకసారి వండిన తర్వాత వాటిని కడగడం కూడా ఈజీనే. అందుకే చాలామంది మహిళలు నాన్‌స్టిక్ పాత్రనే వాడతారు. అయితే మామూలు పాత్రల్లా వీటిని ఇష్టం వచ్చినట్లు వాడితే మాత్రం త్వరగా పాడైపోతాయి. వాటిపై ఉండే టెఫ్లాన్ కోటింగ్ పోయి పనికి రాకుండా పోతాయి. అందుకే నాన్‌స్టిక్ పాత్రలు వాడేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అప్పుడే నాన్‌స్టిక్ పాత్రలు ఎక్కువ కాలం మన్నుతాయి. ఆ జాగ్రత్తలు ఏంటంటే..3/9నాన్‌స్టిక్ పాత్రలను సన్నటి మంటపై మాత్రమే ఉంచాలి.

## ఎప్పుడూ ఏదో ఒకటి తినాలనిపిస్తుందా?



**భోజనం చేసిన కొద్దిసేపటికే మళ్లీ ఏదైనా తినాలనిపిస్తోందా? ముఖ్యంగా స్వీట్లు, చిప్స్ వంటి చిరుతిళ్ల గురించి పదేపదే ఆలోచిస్తున్నారా? శారీరకంగా ఆకలి లేకపోయినా ఆహారం తినాలనే ఆలోచనలు వెంటాడటాన్ని 'ఫుడ్ నాయిస్' అంటారు. ఇది వైద్యపరమైన వ్యాధేమీ కాదు. అయితే ఈ అలవాటు ఆహారపు ఎంపికలపై ప్రభావం చూపొచ్చు. దీని వెనుక ఉన్న కారణాలను గుర్తించి.. కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే ఆహారంపై అనవసరమైన ఆలోచనలను తగ్గించుకోవచ్చు.**

**ఒత్తిడి.. బోర్ కొట్టడం కూడా కారణాలే!**

ఒత్తిడి, ఒంటరితనం, విసుగు, మానసిక అలసట ఉన్నప్పుడు కొందరు ఆహారం ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందాలని చూస్తారు. ఇష్టమైన ఆహారం తినడం వల్ల మెదడులో ఆనందాన్ని కలిగించే రసాయనాల ప్రభావం ఏర్పడుతుంది. దీంతో ఆకలి లేకపోయినా మళ్లీ తినాలనే కోరిక కలగవచ్చు. రుచికరమైన ఆహారాన్ని చూడటం, వాసన పీల్చడం లేదా దాని గురించి ఆలోచించడం కూడా ఈ కోరికను పెంచవచ్చు. భోజనం మానేయడం.. నిద్రలేమితోనూ సమస్యే! బరువు తగ్గాలనే ఉద్దేశంతో భోజనం మానేయడం, అతిగా ఆహార నియంత్రణ పాటించడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి, పోషకాలు అందకపోవచ్చు. ముఖ్యంగా ప్రొటీన్, ఫైబర్ తక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే ఎక్కువసేపు కడుపు నిండిన భావన ఉండకపోవచ్చు. దీంతో తరచూ చిరుతిళ్లు తినాలనే కోరిక కలుగుతుంది. మరోవైపు, తగినంత నిద్ర లేకపోవడం ఆకలిని నియంత్రించే హార్మోన్ల సమతుల్యతను ప్రభావితం చేసి తీపి పదార్థాలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారాలపై ఆసక్తిని పెంచవచ్చు.

**ఫుడ్ నాయిస్‌ను తగ్గించుకోవడం ఎలా?**

ఆహారంపై పదేపదే వచ్చే ఆలోచనలను తగ్గించుకోవడానికి బ్యాలెన్స్‌డ్ ఫుడ్ తీసుకోవడం ముఖ్యం. ప్రొటీన్, ఫైబర్ సమృద్ధిగా ఉండే పదార్థాలను భోజనంలో చేర్చుకోవాలి. భోజన సమయాలను వీలైనంత క్రమబద్ధంగా పాటించాలి. ఆకలి వేసినప్పుడు తినకుండా ఉండటం లేదా అతిగా డైటింగ్ చేయడం మంచిది కాదు. ఏదైనా తినాలనిపించినప్పుడు ఒకసారి ఆగి.. నిజంగా ఆకలిగా ఉందా? లేక ఒత్తిడి, విసుగు లేదా అలసట కారణంగా తినాలనిపిస్తోందా? అని ప్రశ్నించుకోవాలి. నెమ్మదిగా తినడం, ఆహారం రుచి మీద దృష్టి పెట్టడం, తగినంత నిద్రపోవడం కూడా ఉపయోగపడతాయి. తరచూ ఆహార ఆలోచనలు వస్తూ రోజువారీ జీవితాన్ని ఇబ్బంది పెడితే వైద్య నిపుణులు లేదా అర్హత కలిగిన పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

## ఏకాగ్రత తగ్గుతోందా?

### చిన్న చిన్న అలవాట్లే మెదడుపై ప్రభావం చూపిస్తున్నాయా?

తరచూ మతిమరుపు, ఏకాగ్రత లోపం బ్రెయిన్ ఫాగ్ లక్షణాలు నిద్రలేమి, ఒత్తిడితో మెదడు పనితీరుపై ప్రభావంనీటి కొరత, పోషకాల లోపం కూడా కారణాలు థైరాయిడ్, హార్మోన్ల మార్పులు, కొన్ని మందుల వల్ల కూడా ప్రభావం క్రమబద్ధమైన నిద్ర, సమతుల ఆహారం, వ్యాయామంతో ప్రయోజనం ఏదో పని కోసం గదిలోకి వెళ్లి.. అక్కడికి ఎందుకు వచ్చామో మర్చిపోతున్నారా? మాట్లాడుతుండగా తెలిసిన పదాలు కూడా గుర్తుకు రావడం లేదా? చేసే పనిపై దృష్టి పెట్టలేకపోతున్నారా? అప్పుడప్పుడు ఇలా జరగడం సాధారణమే. కానీ తరచూ మతిమరుపు, ఆలోచనల్లో మందగమనం, ఏకాగ్రత లోపం వేధిస్తుంటే దాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. వైద్య పరిభాషలో ఈ లక్షణాల సముదాయాన్ని 'బ్రెయిన్ ఫాగ్' (మెదడు మొద్దుబారడం) అంటారు. అసలు ఇది ఎందుకు వస్తుంది? మన రోజువారీ అలవాట్లకు దీనికి సంబంధం ఉందా?

**నిద్ర సరిగా లేకపోతే..**

రాత్రివేళ ఆలస్యంగా నిద్రపోవడం, మధ్యలో పదేపదే మెలకువ రావడం, నిద్ర వేళలు మారిపోవడం మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి. ఫలితంగా జ్ఞాపకశక్తి తగ్గడం, పనిపై దృష్టి నిలపలేకపోవడం, రోజంతా అలసటగా అనిపించడం వంటి సమస్యలు ఎదురవుతాయి. నిద్రకు ముందు ఫోన్ ఎక్కువసేపు చూడటం కూడా నిద్రకు ఆటంకం కలిగించవచ్చు. సమయానికి భోజనం చేయకపోవడం, తగినంత నీరు తాగకపోవడం శరీరంలో శక్తి తగ్గడానికి కారణమవుతాయి. విటమిన్



బి12, ఇనుము వంటి పోషకాల లోపం కూడా అలసట, ఏకాగ్రత సమస్యలకు దారితీయవచ్చు. సమతుల ఆహారం తీసుకోవడం, శరీరానికి సరిపడా నీరు అందించడం ముఖ్యం.

**ఒత్తిడితో ఆలోచనలకు బ్రేక్**

పని ఒత్తిడి, ఆందోళన ఎక్కువైతే ఒక విషయంపై దృష్టి కేంద్రీకరించడం కష్టమవుతుంది. సమాచారాన్ని గుర్తుంచుకోవడం, నిర్ణయాలు తీసుకోవడం కూడా నెమ్మదించవచ్చు. పనుల మధ్య చిన్న విరామాలు తీసుకోవడం, రోజువారీ పనులను ప్రణాళిక ప్రకారం చేసుకోవడం కొంత ఉపశమనం కలిగించవచ్చు.

**ఆరోగ్య సమస్యలూ కారణం కావచ్చు**

థైరాయిడ్ సమస్యలు, హార్మోన్లలో మార్పులు, కొన్ని ఇన్ఫెక్షన్లు, కొవిడ్ తర్వాత కొనసాగే లక్షణాలు బ్రెయిన్ ఫాగ్‌కు కారణమవుతాయి. కొన్ని మందుల దుష్ప్రభావాల వల్ల కూడా ఇలాంటి ఇబ్బందులు రావచ్చు. అందుకే దీన్ని కేవలం అలసటగా భావించకూడదు. రోజూ ఒకే సమయానికి నిద్రపో వడం, సమతుల ఆహారం తీసుకో వడం, తగినంత నీరు తాగడం, శరీర క శ్రమకు సమయం కేటాయించడం ఉపయోగపడతాయి. పనులను చిన్న భాగాలుగా విభజించుకోవడం, అవసర మైన విషయాలను రాసుకోవడం కూడా ఏకాగ్రతకు తోడ్పడతాయి. అయితే మతిమరుపు, ఆలోచనల్లో మందగమనం తరచూ వస్తున్నా.. రోజువారీ పనులకు ఆటంకం కలిగిస్తున్నా వైద్యులను సంప్రదించాలి.



# మళ్లీ వస్తున్న ఐకానిక్ కారు.. సిట్రోయెన్ 2 CV ప్రత్యేకతలివే!

ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ సిట్రోయెన్ తన పాత ఐకానిక్ కారు 2 జుఎను సరికొత్త రూపంలో తిరిగి లాంచ్ చేయడానికి సన్నద్ధమవుతోంది. 2026 పారిస్ మోటార్ షోలో ప్రదర్శించిన 2 జుఎ కాన్సెప్ట్ ఆధారంగా రూపొందించిన ఒక కొత్త మోడల్‌ను ఆవిష్కరించింది. సిట్రోయెన్ 2 జుఎ కారును హ్యాచ్‌బ్యాక్, పికప్ అనే రెండు వెర్షన్లలో తీసుకురానున్నట్లు సమాచారం. 1948లో తొలిసారిగా పరిచయమైన ఒరిజినల్ 2 జుఎ తక్కువ ధర, సింపుల్ డిజైన్, రోజువారీ అవసరాలకు అనుకూలమైన పనితీరుతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇప్పుడు అదే ప్రత్యేకతలను సరికొత్త టెక్నాలజీలతో మళ్లీ అందించాలని కంపెనీ యోచిస్తోంది. కొత్త 2 జుఎ కాన్సెప్ట్ పొడవు 3.76 మీటర్లు. గుండ్రటి హెడ్‌ల్యాంపులు, వంపులతో కూడిన రూఫ్‌లైన్, ప్రత్యేకమైన బాడీ డిజైన్‌తో పాత మోడల్‌ను గుర్తు చేస్తుంది. ఇందులో 8 అంగుళాల టచ్‌స్క్రీన్, విశాలమైన సీట్లు, ఫ్యాబ్రిక్ సన్‌రూఫ్, రిమూవబుల్ స్టోరేజ్ బాస్కెట్ వంటి ఫీచర్లు ఉన్నాయి. కారు బరువును సుమారు ఒక టన్ను దగ్గర ఉంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో బ్యాటరీ, తయారీ ఖర్చులను నియంత్రించి, కారును అందుబాటు ధరలో తీసుకురావాలని భావిస్తోంది. ఈ కొత్త మోడల్ ఎలక్ట్రిక్ కారుగా వచ్చే అవకాశం ఉంది. అయితే, బ్యాటరీ సామర్థ్యం, ఒక్కసారి ఛార్జింగ్‌తో ప్రయాణించే దూరం, ఛార్జింగ్ సమయం వంటి వివరాలను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. యూరప్‌లో దీని ప్రారంభ ధర సుమారు 15,000 యూరోలు (దాదాపు రూ.16 లక్షలు) ఉండొచ్చని అంచనా. కానీ భారత్‌లో ఇదే ధరకు అందుబాటులోకి వస్తుందని చెప్పలేం. స్థానిక తయారీ, బ్యాటరీ ఖర్చులు, దిగుమతి విధానాలను బట్టి ధర మారవచ్చు. భారత్‌లో లాంచ్ తేదీపై కూడా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. సిట్రోయెన్ మాతృసంస్థ స్టెల్లాంటిస్ భారత్‌లో తన వ్యాపారాన్ని విస్తరించేందుకు తగిన చర్యలు తీసుకుంటోంది. దీనికోసం కంపెనీ అదనంగా సుమారు రూ.4,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. 2030 నాటికి భారత్‌లో మొత్తం రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది.

## సౌర విద్యుత్ స్టోరేజ్ ప్రాజెక్ట్ ఏర్పాటు



విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం భారీ సౌర విద్యుత్-స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు చేపడుతోంది. కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (కేపీసీఎల్) 1,000 మెగావాట్ల గ్రౌండ్-మౌంటెడ్ సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని, 2,000 మెగావాట్ అవర్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్)తో కలిపి అభివృద్ధి చేసేందుకు టెండర్లు ఆహ్వానించింది. ప్రాజెక్టు అభివృద్ధి, భూసేకరణ/లీజు, నిర్వహణ బాధ్యతలను ఎంపికయ్యే సంస్థ చేపట్టాల్సి ఉంటుంది.

సౌర విద్యుత్ ఉత్పత్తి పగటి వేళల్లో ఎక్కువగా ఉండగా, పవర్ డిమాండ్ సాయంత్రం పెరుతోంది. ఈ నేపథ్యంలో బ్యాటరీ స్టోరేజ్ కీలకంగా మారనుంది. రెండు గంటల నిల్వ సామర్థ్యంతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు పీక్ డిమాండ్‌ను నిర్వహించడంలో రాష్ట్ర గ్రిడ్‌కు కొంత సౌలభ్యం కల్పించే అవకాశం ఉంది. అయితే వాస్తవ ప్రయోజనం బ్యాటరీ డిశ్చార్జ్ షెడ్యూల్, గ్రిడ్ నిర్వహణపై ఆధారపడి ఉంటుంది.

**23 మోడల్ సోలార్ గ్రామాలు:** ఇదే సమయంలో, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద కర్ణాటకలో 23 మోడల్ సోలార్ గ్రామాల కోసం కేపీసీఎల్ అనుబంధ సంస్థ కేఆర్ఈడీఎల్ ప్రాజెక్టు నివేదికలు (డీపీఆర్) సిద్ధం చేయించేందుకు కన్సల్టెంట్‌ను నియమించనుంది. సదరు గ్రామాల విద్యుత్ అవసరాలు, స్థానిక పునరుత్పాదక వనరుల సామర్థ్యాన్ని అంచనా వేసి కమ్యూనిటీ సోలార్, ప్రభుత్వ భవనాలపై రూఫ్‌టాప్ సోలార్, సౌర వీధి దీపాలు, సౌర నీటి పంపులు వంటి వ్యవస్థలను ప్రతిపాదించనున్నారు.

**ఒక్కో గ్రామానికి రూ.1 కోటి:** అయితే కేంద్ర అధికారిక గణాంకాల ప్రకారం, జులై 20, 2026 నాటికి కర్ణాటకలో 12 జిల్లాల్లో మోడల్ సోలార్ గ్రామాలు ఇప్పటికే ప్రకటించారు. రాష్ట్రంలో 22,519 రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటై 34,180 కుటుంబాలు లబ్ధి పొందగా రూ.163.44 కోట్ల కేంద్ర ఆర్థిక సాయం విడుదలైంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకానికి దేశవ్యాప్తంగా రూ.75,021 కోట్ల కేటాయింపులు ఉండగా, 2026-27 ఆర్థిక సంవత్సరం వరకు అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది.

# ప్రపంచానికి 'ఏఐ వార్మ్'ల ముప్పు..

ముందే హెచ్చరిస్తున్న నిపుణులు!

ఇంటర్నెట్‌కు పొంచి ఉన్న 'ఏఐ వార్మ్' అనే కొత్త ప్రమాదం

స్మార్ట్ టీవీ, ఫ్రిజ్ వంటి పరికరాలలో స్వయంగా వ్యాపించే సామర్థ్యం

ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ రెడ్ టీమ్ పరిశోధనలో కీలక విషయాల వెల్లడి

2026 చివరి నాటికి చిన్న ఏఐ మోడళ్లు ఈ సామర్థ్యాన్ని పొందవచ్చని అంచనా

ఐఓటీ పరికరాల భద్రతను బలోపేతం చేయాలని నిపుణుల సూచన




టెక్నాలజీ ప్రపంచంలో సరికొత్త ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. 'ఏఐ వార్మ్' పేరుతో పిలుస్తున్న ఈ ముప్పు గురించి ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ తన ఫ్రాంటియర్ రెడ్ టీమ్ పరిశోధనలో హెచ్చరించింది. డేటా సెంటర్లతో సంబంధం లేకుండా, ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయిన సాధారణ గృహోపకరణాలలోకి చొరబడి, తమంతట తాముగా వ్యాపించగల సామర్థ్యం చిన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మోడళ్లకు త్వరలోనే రావచ్చని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఇది ఇంటర్నెట్ భద్రతకు పెను సవాలుగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

**ఏమిటీ ఏఐ వార్మ్?**

సాధారణంగా కంప్యూటర్ వైరస్‌లు కోడ్ రూపంలో ఒక పరికరం నుంచి మరొకదానికి వ్యాపిస్తాయి. కానీ, ఏఐ వార్మ్‌లు దీనికి భిన్నం. వీటిని 'వెయిట్-బేస్డ్ రెప్లికేటర్లు' అని పిలుస్తున్నారు. అంటే, ఇవి కేవలం కోడ్‌ను కాకుండా, తమ ఏఐ మోడల్ బరువు (షవఅస్త్రష్ట్రం) మొత్తాన్ని మోసుకెళతాయి. స్మార్ట్ టీవీలు, రిఫ్రిజిరేటర్లు, సెక్యూరిటీ కెమెరాలు, చౌకైన ఆండ్రాయిడ్ టీవీ బాక్సుల వంటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) పరికరాలను లక్ష్యంగా చేసుకుని, వాటి హార్డ్‌వేర్‌పై తమను తాము ఇన్‌స్టాల్ చేసుకుంటాయి. అక్కడి నుంచి నెట్‌వర్క్‌లోని ఇతర పరికరాలకు వ్యాపిస్తాయి. వీటికి సెంట్రల్ కమాండ్ వ్యవస్థ ఉండదు కాబట్టి, ఒక్కసారి వ్యాపించడం మొదలుపెడితే వీటిని అరికట్టడం చాలా కష్టమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**పరిశోధనలో ఏం తేలింది?**

ఈ ముప్పుపై ఆంత్రోపిక్ రెడ్ టీమ్ బృందం పలు ప్రయోగాలు నిర్వహించింది. గూగుల్‌కు చెందిన 'జెమ్మా 4' (26బీ పారామీటర్ల) మోడల్‌ను చౌకైన ఆండ్రాయిడ్ టీవీ బాక్సులపై విజయవంతంగా నడిపారు. అయితే, దాని వేగం చాలా నెమ్మదిగా (సెకనుకు 0.39 టోకెన్లు) ఉన్నట్లు గుర్తించారు. 30 బిలియన్ల కంటే తక్కువ పారామీటర్లు ఉన్న చిన్న ఏఐ మోడళ్లు ఇప్పటికే లక్ష్యాలను గుర్తించడం, యాక్సెస్ పొందడం, తమను తాము ఇన్‌స్టాల్ చేసుకోవడం వంటి పనులను విడివిడిగా చేయగలవని తేలింది.

అయితే, ఈ ప్రక్రియలన్నింటినీ ఒకేసారి తప్పుల్లేకుండా పూర్తిచేసే సామర్థ్యం ప్రస్తుతానికి వాటికి లేదు. కానీ, ఏఐ మోడళ్ల అభివృద్ధి వేగాన్ని బట్టి చూస్తే, 2026 చివరి నాటికి ఈ సామర్థ్యాన్ని అవి అందుకోవచ్చని ఆంత్రోపిక్ అంచనా వేస్తోంది.

**ముందస్తు హెచ్చరిక మాత్రమే**

ప్రస్తుతానికి ఇలాంటి 'ఏఐ వార్మ్'లు వాస్తవ ప్రపంచంలో ఇంకా ఆవిర్భవించలేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పరిశోధనలో భాగంగా జరిపిన ప్రయోగాలు కూడా సులభతరం చేసిన నియంత్రిత వాతావరణంలో జరిగాయి. నిజ జీవితంలో వాటి వ్యాప్తి ఇంకా కష్టతరంగా ఉండొచ్చు. అయితే, ఈ పరిశోధనను ఒక ముందస్తు హెచ్చరికగా భావించాలని ఆంత్రోపిక్ సూచించింది. భవిష్యత్తులో ఈ ముప్పును ఎదుర్కోవడానికి వినియోగదారులు, ఐఓటీ పరికరాల తయారీదారులు భద్రతా ప్రమాణాలను కఠినతరం చేయాలని పిలుపునిచ్చింది. డిఫాల్ట్ సెట్టింగ్స్‌ను మెరుగుపరచడం, అనవసరమైన పోర్ట్‌లను మూసివేయడం వంటి చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.

## 52 వేలమంది ఉద్యోగులున్న కంపెనీ.. లేఆఫ్స్‌కు రెడీ!



టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపుల పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది. తాజాగా ప్రముఖ చిప్ తయారీ సంస్థ క్వాల్‌కామ్ కూడా కొంతమంది ఉద్యోగు లను తొలగించేందుకు సిద్ధమవుతోంది. దీనికి సంబంధించిన నోటిఫికేషన్లను నవంబర్ నెలలో ఉద్యోగులకు పంపనున్నట్లు తెలుస్తోంది.

**ఉద్యోగుల తొలగింపుకు కారణం**

ఉద్యోగుల పనితీరును సమీక్షించిన తర్వాత లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు సీఈఓ క్రిస్టియానో అమోన్ వెల్లడించారు. సంస్థలో మెరుగైన పనితీరు సంస్కృతిని తీసుకురావడమే ఈ నిర్ణయం వెనుక ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. కంపెనీలో ఆశించిన స్థాయిలో నిరంతరం పనితీరు కనబరచలేని పరిస్థితులను పరిష్కరించాల్సిన అవసరం ఉందని వివరించారు. అయితే.. కంపెనీ ఎంతమందిని తొలగించనుందనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. వ్యాపార అవసరాలు, సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు, ఉద్యోగుల నైపుణ్యాలు, అనుభవాన్ని బట్టి ఈ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కంపెనీ వ్యాపారం విస్తరిస్తున్న కొద్దీ.. తమకు అవసరమైన నైపుణ్యాలు కూడా మారుతున్నాయని అమోన్ పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో.. సరైన వ్యక్తులకు సరైన బాధ్యతలు అప్పగించడం ద్వారా ఉద్యోగులు మెరుగ్గా పనిచేయడంతో పాటు సంస్థ కూడా అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**కంపెనీలో 52వేలమంది!**

గత ఏడాది సెప్టెంబర్ నాటికి క్వాల్‌కామ్‌లో ప్రపంచవ్యాప్తంగా సుమారు 52,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నట్లు సమాచారం. అయితే, తాజా తొలగింపుల్లో ఎంతమందికి ఉద్వాసన పలుకుతారనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ప్రపంచంలోని అతిపెద్ద స్మార్ట్‌ఫోన్ చిప్ తయారీ సంస్థల్లో క్వాల్‌కామ్ ఒకటి. అయితే.. ఈ ఏడాది వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ అమ్మకాలు మందగించడం కంపెనీకి సవాలుగా మారింది. ముఖ్యంగా మెమరీ చిప్స్ ధరలు పెరగడంతో కీలక మార్కెట్లలో డిమాండ్‌పై ప్రభావం పడినట్లు నివేదిక పేర్కొంది.

**చిప్స్‌కు డిమాండ్**

మెమరీ చిప్స్ ధరలు పెరిగితే స్మార్ట్‌ఫోన్ల తయారీ ఖర్చు కూడా పెరుగుతుంది. దీంతో ఫోన్ల ధరలు పెరగడం లేదా వినియోగదారులు కొత్త ఫోన్ల కొనుగోళ్లను వాయిదా వేయడం వంటి పరిస్థితులు ఏర్పడవచ్చు. ఇలాంటి పరిణామాలు స్మార్ట్‌ఫోన్ చిప్స్‌కు డిమాండ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. 2026లో ఇప్పటివరకు క్వాల్‌కామ్ షేర్లు సుమారు 1.5 శాతం మాత్రమే పెరిగాయి. ఇదే సమయంలో అమెరికా ఎస్అండ్‌పీ 500 సూచీ 12 శాతానికి పైగా, ఫిలడెల్ఫియా సెమీకండక్టర్ ఇండెక్స్ దాదాపు 60 శాతం పెరిగినట్లు రాయిటర్స్ తెలిపింది.




## ఓరుగల్లు యువకుడి 'రూటూర్' ట్రైసిటీస్‌లోకి..

**వరంగల్, హనుమకొండ, కాజీపేట్‌లలో రవాణా సేవల యాప్ ప్రారంభం**

వరంగల్: యాప్ ఆధారిత రవాణా సేవల రంగంలో డ్రైవర్లు ఎదుర్కొంటున్న కమీషన్ల భారాన్ని తొలగించడం, ప్రయాణికులకు సర్జ్ ప్రైసింగ్ నుంచి ఉపశమనం కల్పించడం, వారిని సురక్షితంగా గమ్యం చేర్చడం అనే ప్రధాన లక్ష్యాలతో ఓరుగల్లు యువకుడు వంగేటి నిఖిల్ కుమార్, ఇద్దరు మిత్రులతో కలిసి 2023లో ఏర్పాటు చేసిన బుకింగ్ రైడ్ యాప్ రూటూర్ (=బ్బతీ).. దసరా పండుగ నేపథ్యంలో వరంగల్, హనుమకొండ, కాజీపేట్ నగరాల్లో కార్యకలాపాలను ప్రారంభించింది. ఓలా, ర్యాపిడో తరహాలో బైక్, ఆటో, క్యాబ్ రవాణా సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్‌లో తొలుత ప్రారంభమైన ఈ సంస్థ కార్యకలాపాలు దేశవ్యాప్తంగా 40కిపైగా నగరాలకు విస్తరించాయి.

**అంతర్జాతీయ అనుభవంతో...**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మహ్మదపురం గ్రామానికి చెందిన వంగేటి నిఖిల్ కుమార్ యూకేలో ఎంఎస్సీ ఇన్ ఇంటర్నేషనల్ బిజినెస్ కోర్సు చేశారు. అనంతరం అక్కడే ఆరేళ్లపాటు రియల్ ఎస్టేట్ మేనేజ్‌మెంట్ రంగంలో ఆపరేషన్స్ మేనేజర్‌గా పనిచేశారు. ఈ అనుభవంతో సొంత సంస్థను ప్రారంభించాలని స్వదేశానికి తిరిగొచ్చారు. రవాణా రంగంలోని సమస్యలను గమనించి డ్రైవర్లపై కమీషన్ల భారం పడకుండా, ప్రయాణికులకు సురక్షితమైన సేవలు అందించే యాప్ రూపొందించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో డిగ్రీలో తన స్నేహితులైన అక్షయ్, గంధం క్రాంతికుమార్‌లతో కలిసి రూటూర్ యాప్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సంస్థకు నిఖిల్ సీఈవోగా, క్రాంతికుమార్ సీఓఓగా, అక్షయ్ సీఎఫ్‌వోగా వ్యవహరిస్తున్నారు.

**ప్రయాణికుల భద్రతకు పెద్దపీట..**

ప్లే స్టోర్, యాప్ స్టోర్‌ల ద్వారా రూటూర్ కెప్టెన్ యాప్‌లో చేరాలనుకొనే డ్రైవర్ల పూర్తి వివరాలు, పోలీస్ క్లియరెన్స్ వంటి పత్రాలను పరిశీలించాకే సంస్థ ఆమోదం తెలుపుతోంది. అలాగే ప్రయాణంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఉపయోగపడేలా ప్రయాణికుల కోసం ఎస్‌వోఎస్ బటన్, లైవ్ లొకేషన్ సదుపాయాలను తీసుకొస్తోంది. డ్రైవర్లకు ప్రయాణికులతో వ్యవహరించే తీరు, ప్రయాణికులను సురక్షిత ప్రాంతాల్లో దింపడం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలని యోచిస్తోంది. ప్రయాణికులు ప్లే స్టోర్, యాప్ స్టోర్‌ల ద్వారా రూటూర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని సేవలు పొందేలా ఏర్పాట్లు చేసింది.

# కోట్లు పెట్టి కారు కొన్నాడు.. సర్వీస్ సెంటర్‌లో ఊహించని షాక్!

ఖరీదైన కారు కొనుక్కోవాలని చాలామంది కలలు కంటారు. అలాంటి కలను నిజం చేసుకుని పోర్షే 911 కారును కొనుగోలు చేసిన ఒక వ్యక్తికి మాత్రం చేదు అనుభవం ఎదురైంది. సర్వీసింగ్ కోసం ఇచ్చిన కారు.. సర్వీస్ సెంటర్ సిబ్బంది టెస్ట్ డ్రైవ్ చేస్తుండగా ప్రమాదానికి గురైంది. దీంతో కారు దెబ్బతినడమే కాకుండా.. ఘటన జరిగి మూడు నెలలు గడిచినా సమస్యకు పరిష్కారం దొరకడం లేదని యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియాలో షేర్ చేయడంతో.. ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన బెంగళూరులోని కేఆర్ పుర ప్రాంతంలోని, కాటమ్నల్లూరు బ్రిడ్జి సమీపంలో.. జూలై 23న ఉదయం సుమారు 10:50 గంటలకు జరిగింది. రూ.3.32 కోట్ల (ఎక్స్‌షోరూ) కంటే ఎక్కువ ఖరీదైన పోర్షే 911 కారును వీఎస్‌టీ మోటార్స్ సర్వీస్ సెంటర్‌కు సర్వీసింగ్ కోసం తీసుకెళ్లారు. ఆ సమయంలో కారును టెస్ట్ డ్రైవ్ చేస్తున్న సిబ్బంది.. ఎదురుగా వస్తున్న క్యాబ్‌ను ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో రెండు కార్ల ముందు భాగాలు దెబ్బతిన్నాయి. అయితే.. అదృష్టవశాత్తూ ఎవరికీ గాయాలు కాలేదు. క్యాబ్ డ్రైవర్ ఫిర్యాదు ప్రకారం.. ఆయన ఓ ప్రయాణికుడితో కలిసి కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం వైపు వెళ్తున్నారు. సర్వీస్ రోడ్ జంక్షన్ వద్ద కుడివైపు మలుపు తీసుకునేందుకు వేగం తగ్గించిన సమయంలో, ఎదురుగా వచ్చిన పోర్షే కారు తన క్యాబ్‌ను ఢీకొట్టిందని ఆరోపించారు. పోర్షే డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టెస్ట్ డ్రైవ్ సమయంలో డ్రైవర్ కారు నియంత్రణ కోల్పోయి ఉండవచ్చని లేదా ఆ కారును నడపడంలో తగినంత అనుభవం లేకపోయి ఉండవచ్చని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు.

**మూడు నెలలైనా స్పందన లేదు**

ఈ ప్రమాదంపై కారు యజమాని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సర్వీసింగ్ కోసం కారును అప్పగిస్తే.. సిబ్బంది టెస్ట్ డ్రైవ్ సమయంలో ప్రమాదానికి గురిచేశారని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం వీఎస్‌టీ మోటార్స్‌తో పాటు పోర్షే ఇండియా, పోర్షే జర్మనీ సంస్థలను కూడా సంప్రదించినట్లు తెలిపారు. పలుమార్లు ఈ-మెయిల్స్ పంపినా, సంప్రదించేందుకు ప్రయత్నించినా సరైన పరిష్కారం లభించలేదని ఆరోపించారు. గత కొన్ని వారాలుగా స్పందన కూడా నిలిచిపోయిందని వాపోయారు.

# అందుకే మాడలింగ్ వదిలేశా

మాడల్‌గా కెరీర్ మొదలుపెట్టి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అస్సాం బ్యూటీ కాయాదు లోహర్. 'డ్రాగన్' సినిమాతో ఒక్కసారిగా సెన్సెషన్ సృష్టించిన కాయాదు.. 'అల్లూరి' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. వరుస సినిమాలతో బిజీగా మారిపోయిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా విశ్వక్‌సేన్ హీరోగా తెరకెక్కిన 'ఫంకీ'తో మరో హిట్ కొట్టింది. ఈ సందర్భంగా అస్సాం ఆసమ్ బ్యూటీ కాయాదు పంచుకున్న కబుర్లు ఇవి.. మాది అస్సాం. నేను అక్కడే పుట్టాను. మహారాష్ట్రలో పెరిగాను. ఎందుకో తెలియదు చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఆసక్తి. ఆ క్రమంలో కొన్నాళ్లు మాడలింగ్ చేశాను. సినిమాల మీదే ఫోకస్ చేయాలని మాడలింగ్ వదిలిపెట్టాను.'కష్టపడాలి, చిత్తశుద్ధితో ఉండాలి, బాధ్యతగా వ్యవహరించాలి' నాకు తెలిసిన ఫార్ములా ఇదే! ఇండస్ట్రీలో పరిచయాలు లేకపోవడంతో ప్రతి ఆడిషన్‌లో నన్ను నేను నిరూపించుకోవాల్సి వచ్చేది. ఎంత కష్టపడ్డా ఫలితం రాకపోవడంతో డిప్రెషన్‌లోకి వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి. ఫంకీ షూట్ మొత్తం ఫన్నీగా జరిగింది. డైరెక్టర్ అనుదీప్ చలాకీ మనిషి. నవ్వుతూనే యాక్షన్ చెప్పేస్తాడు. షాట్ ఒకే అవ్వగానే మళ్లీ నవ్విస్తాడు. విశ్వక్‌సేన్ కూడా మంచి వ్యక్తి. మొత్తంగా 'ఫంకీ' షూటింగ్ చాలా ఎంజాయ్ చేశా. తెలుగులో ఇది నా రెండో సినిమానే అయినా, భాష పరంగా పెద్దగా ఇబ్బంది అనిపించలేదు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటా. నాకు సంబంధించిన ఫొటోలు పోస్ట్ చేస్తుంటా. వాటివల్ల కొన్నిసార్లు ట్రోల్స్ కూడా ఎదుర్కొన్నాను. సోషల్ మీడియాలో పుట్టుకొచ్చే పుకార్లు, ట్రోల్స్ చూసినప్పుడు ఒక్కోసారి చిరాగ్గా అనిపిస్తుంది. కానీ, ఆ కామెంట్లకు నేను బాధపడటం ఏమిటని ఇగ్నోర్ చేస్తా. గతంలో కొన్ని సినిమాలు చేసినా డ్రాగన్ సినిమాతోనే మంచి గుర్తింపు వచ్చింది. ఆ సినిమా విజయం సాధించడంతో ప్రస్తుతం పది సినిమాలకు సైన్ చేశా. నాని నటిస్తున్న ప్యారడైజ్, సింబు హీరోగా వస్తున్న ఎస్‌టీఆర్-49 ఈ లిస్టులో ఉన్నాయి. వచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నది నా ఆలోచన. అందుకే ప్రతి కథలో నన్ను నేను ఊహించుకొని చేస్తున్నా. పారడైజ్‌లో కొత్తగా కనిపిస్తా. తెలుగు ప్రేక్షకులు నన్ను ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నా.







## పెళ్లి మీద నా అభిప్రాయం అదే!

'క్రేజీ కళ్యాణం' సినిమా చూసి మా అమ్మ, నాన్న చాలా బాగుందని ప్రశంసించారు. వాళ్లకు తెలుగు భాష రాకున్నా సినిమాలోని భావోద్వేగానికి బాగా కనెక్ట్ అయ్యారు. ప్రేక్షకులకు మా సినిమా వాళ్ల ఇంటి కథలా అనిపిస్తుంది. దసరా పండగ సీజన్‌లో ఒక క్రేజీ ఫిలిం చూసిన అనుభూతి కలుగుతుంది" అని హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. నరేశ్ విజయకృష్ణ, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్ ఉద్దెమారి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'క్రేజీ కళ్యాణం'. భద్రప్ప గాజుల దర్శకత్వంలో బూసం జగన్‌మోహన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా నేడు రిలీజ్ అవు తోంది. ఈ సందర్భంగా గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో అనుపమ పరమేశ్వరన్ పంచుకున్న విశేషాలు... 'క్రేజీ కళ్యాణం' కథని భద్రప్ప చెబుతుంటే కొన్నిసార్లు నవ్వొచ్చింది, కొన్ని సీన్స్‌కు ఎమోషనల్ అయ్యాను. స్క్రిప్ట్‌తో పాటు దర్శకుడిగా భద్రప్ప జెన్యూన్ అప్రోచ్ నచ్చి ఈ సినిమా ఒప్పుకున్నాను. ఈ సినిమాకు ముందు వేరే వర్కింగ్ టైటిల్ అనుకున్నాం. షూటింగ్ చేస్తున్నప్పుడు ప్రతిదీ క్రేజీగా అనిపించడంతో మా డైరెక్టర్ 'క్రేజీ కళ్యాణం' అని టైటిల్ పెట్టారు. వినోదం, భావోద్వేగాలున్న కథ ఇది. నరేశ్‌గారు, అఖిల్, తరుణ్ భాస్కర్.. ఇలా మేమంతా కాస్టింగ్‌లో జాయిన్ అయ్యాక ఇది మరింత క్రేజీ ?రపాజెక్ట్ అయ్యింది. ఈ సినిమాలో మా క్యారెక్టర్స్ అన్నీ ఇబ్బందులు పడుతుంటాయి. అవి ప్రేక్షకులకు వినోదంగా అనిపిస్తాయి. మా పాత్రల ద్వారా, ఆ సందర్భాల ద్వారా సహజమైన వినోదం వస్తుంటుంది. తరుణ్ భాస్కర్ చేసిన బాలరాజు క్యారెక్టర్‌లో చాలా వినోదం ఉంటుంది.



# తమిళంలో బంపరాఫర్

తెలుగమ్మాయి శ్రీలీల అద్భుతమైన అవకాశాన్ని దక్కించుకుంది. ఇప్పటికే తెలుగులో అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న ఈ అందాలభామ.. 'పరాశక్తి' సినిమాతో తమిళచిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఆ సినిమా ఫలితం ఎలాగున్నా.. శ్రీలీలకు తమిళనాట అవకాశాలు మాత్రం బాగానే వరిస్తున్నాయి. తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించనున్న చిత్రంలో శ్రీలీల కథానాయికగా ఎంపికైందనేది లేటెస్ట్ న్యూస్. ప్రస్తుతం తమిళ మీడియాలో ఈ వార్త బలంగానే వినిపిస్తున్నది. ఇక సినిమా విషయానికొస్తే.. 'ఏకే64' వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై టాలీవుడ్ అగ్ర నిర్మాత అనిల్ సుంకర నిర్మించనున్నారు. అనిరుధ్ సంగీత దర్శకుడు. ఈ సినిమా షూటింగ్ ఈ నెలలోనే మొదలు కానున్నది. ఈ ఏడాది చివర్లో కానీ, సంక్రాంతి కానుకగా గానీ సినిమాను విడుదల చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు.



# యువతకు మృణాల్ ఠాకూర్ లవ్ సలహా

## ప్రేమ విషయంలో యువత ఓపికగా ఉండాలన్న మృణాల్ ఠాకూర్

'సీతారామం', 'హాయ్ నాన్న' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్, ప్రేమ విషయంలో నేటి యువతకు ఓ ముఖ్యమైన సందేశం ఇచ్చారు. ప్రేమను కాపాడుకోవాలంటే ఓపిక చాలా అవసరమని, దానిపై సులభంగా నమ్మకం కోల్పోవద్దని ఆమె సూచించారు. ప్రస్తుతం తన కొత్త చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. "ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రేమలో ఓపిక తగ్గిపోతోంది. అందుకే చాలామంది ఒకరినొకరు తేలిగ్గా వదులుకుంటున్నారు. మా సినిమాలో పాత్రల మాదిరిగా పాతకాలపు మనస్తత్వం ఉంటే బాగుంటుంది. చిన్న గొడవ వస్తే చాలు, వెంటనే ఒకరినొకరు బ్లాక్ చేసేస్తున్నారు. మా దారులు వేరు, మేం ఒకరికొకరం సెట్ కాము అని తేలిగ్గా చెప్పేసి సంబంధాలను వదులుకుంటున్నారు" అని అన్నారు. "ప్రతి యువతీ యువకుడు ప్రేమను నమ్మాలని కోరుకుంటున్నాను. దయచేసి ప్రేమపై నమ్మకం వదులుకోవద్దు. అది చాలా అందమైన, అద్భుతమైన అనుభూతి. సరైన వ్యక్తి మీ జీవితంలోకి వస్తే, జీవితం సులభంగా మారుతుంది. అందుకే సరైన వ్యక్తి కోసం ఓపికగా ఎదురుచూడండి. అంతేకానీ తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు" అని యువతకు ఆమె సలహా ఇచ్చారు. ఇక 'దో దీవానే షెహర్ మే' చిత్రంలో మృణాల్‌తో పాటు సిద్ధాంత్ చతుర్వేది, సందీపా ధర్, ఆయేషా రజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంజయ్ లీలా భన్సాలీ, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఫిబ్రవరి 20న విడుదల కానుంది.

## 'రామాయణం' మూవీకి 'యూ' సర్టిఫికెట్.. రన్‌టైమ్ ఎంతంటే?

నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ ఇండియా పౌరాణిక చిత్రం 'రామాయణం' ఎట్టకేలకు సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు తెలుస్తుంది. రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావణాసురుడిగా నటిస్తున్న ఈ భారీ చిత్రానికి సెన్సార్ బోర్డు 'యూ' (ఖ) సర్టిఫికెట్ జారీ చేసినట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. దీంతో ఎలాంటి కట్స్ లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులు కుటుంబ సమేతంగా ఈ సినిమాను చూడవచ్చని తెలుస్తుంది. అలాగే ఈ సినిమాకు సంబంధించిన రన్‌టైమ్‌పై కూడా అధికారిక క్లారిటీ వచ్చేసింది. 'రామాయణం' పూర్తి సినిమా నిడివి 195 నిమిషాలు (సుమారు 3 గంటల 15 నిమిషాలు) ఉండనున్నట్లు మేకర్స్ తెలిపారు. పౌరాణిక నేపథ్యంలో సాగే అత్యుత్తమ విజువల్ వండర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.







## మహాశక్తిగా నయన్ విశ్వరూపం.. ట్రైలర్ చూశారా?

నయనతార ప్రధాన పాత్ర చేసిన లేటెస్ట్ సినిమా 'మూకుతి అమ్మన్ 2'. సుందర్.సి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని తెలుగులో 'మహాశక్తి' పేరుతే వచ్చే నెల 06న థియేటర్లలో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ వదిలారు. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో మూకుతి అమ్మన్ తొలి భాగం సింపుల్‌గా తీసినప్పటికీ.. ఈసారి మాత్రం భారీ గ్రాఫిక్స్, దద్దరిల్లే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ పెట్టారు. అయితే గ్రాఫిక్స్‌పై సోషల్ మీడియాలో విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు స్టార్ హీరోలు చేసే సేవియర్ టైప్ కథతో దీన్ని తెరకెక్కించారు. ఓ ఊరు, అందులోని ఓ కుటుంబానికి ఆపద వస్తే స్వయంగా అమ్మవారు వచ్చి, వాళ్లని ఎలా కాపాడింది అనేది స్టోరీలా అనిపిస్తుంది. మరి నయన్ ఈ మూవీతో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి?

EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/